ప్రజాశక్తి

బుధవారం 14 జూన్ 2023

8 పేజీలు

విశాఖపట్నం అనకాపల్లి

నేటితో నిషేధం సరి

◆ చేపల వేటకు సిద్ధమవుతున్న మత్స్యకారులు ◆ అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

నేటి అర్ధరాత్రి నుంచి సముద్రంలో చేపల వేటకు మత్స్యకారులు సిద్ధమవుతున్నారు. ఏప్రిల్ 15 నుంచి సముద్రంలో చేపల వేటకువున్న నిషేధం జూన్ 14 అర్ధరాత్రితో ముగియనుంది. దీంతో అర్ధరాత్రి నుంచి చేపల వేటకు వెళ్లేందుకు బోట్లు, వలలను మత్స్యకారులు సిద్ధం చేస్తున్నారు. జిల్లాలో నక్కపల్లి, ఎస్.రాయవరం, యలమంచిలి, రాంబిల్లి, అచ్యుతాపురం, పరవాడ మండలాల్లో 73 కిలోమీటర్ల తీర ప్రాంతంలో 20 వేల మంది మత్స్యకారులున్నారు. వీరిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 18 వేల మంది చేపల వేటపై ఆధారపడి బతుకుతున్నారు. 2085 మోటారు బోట్లున్నాయి. వేటకు వెళ్లే బోట్లకు రాయితీపై డీజిల్ సరఫరా చేసేందుకు ఈ నెల 17 నుంచి మత్స్యకారులకు స్మార్డ్ కార్డులు ఇవ్వనున్నారు.

వేట నిషేధ కాలంలో 11,116 మందిని మత్స్యకార భరోసాకు అర్హులుగా మత్స్యశాఖాధికారులు గుర్తించారు. వీరిలో 10,750 మందికి ఒక్కొక్కరికీ పది వేలు రూపాయలు చొప్పున బ్యాంకు ఖాతాల్లో జమైంది. మిగిలిన 366 మందికి వివిధ సాంకేతిక కారణాల వల్ల భరోసా జమకాలేదు.

వేటకు సిద్ధమవుతున్న మత్స్యకారులు

ప్రధానంగా ఆధార్‌కు ఫోన్ నెంబరు లింక్ కాకపోవడం, ఇకెవైసి చేయించుకోకపోవడం, అకౌంట్ నెంబరు ప్రస్తుతం పనిచేయక పోవడం, ఆధార్ మ్యాపింగ్ మిగతా 2లో..

జాగ్రత్త సుమా...

రాబోయే సీజన్‌లో తుపాను, ప్రకృతి వైపరీత్యాలు ఎక్కువగా వుండే అవకాశమున్నందున సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారులు చాలా అప్రమత్తంగా వుండాలి. వేట సమయంలో లైఫ్ జాకెట్లు, లైఫ్ బాయ్స్ ధరించాలి. జిపిఎస్ పరికరాలు పెట్టుకోవాలి. తుపాను సమాచారం తెలిసినప్పుడు సముద్రం లోపలకు వెళ్లకూడదు. వేటకు వెళ్లే మత్స్యకారులు తమ ఫోన్ నెంబర్లు, జిపిఎస్ కో - ఆర్డినేట్లు ఇవ్వాలి. మత్స్యకార భరోసా రాని మత్స్యకారులు సచివాలయంలోవున్న ఫిషరీస్ అసిస్టెంట్ దగ్గరకు వెళ్లి సాంకేతిక సమస్యలను పరిష్కరించుకోవాలి.

- పి.లక్ష్మణరావు, జిల్లా మత్స్యశాఖాధికారి

ముగిసిన ఉపాధ్యాయ బదిలీలు

◆ మైదాన పోస్టులు బ్లాక్ చేయడంతో అత్యధిక మంది ఏజెన్సీకి..
◆ ఆందోళన చెందుతున్న మహిళా ఉపాధ్యాయులు

ప్రజాశక్తి- అనకాపల్లి ప్రతినిధి

ఉమ్మడి విశాఖపట్నంలో రెండ్రోజులు ఆలస్యంగా సాగిన ఉపాధ్యాయ బదిలీలు మంగళవారంతో ముగిశాయి. జిఒ 117తో వందలాది పోస్టులు రద్దుకావడం, ఏజెన్సీలో జిఒ 3 అమల్లో లేకపోవడం, మైదాన ప్రాంతంలో ఖాళీ పోస్టులు చూపించకపోవడంతో కేటగిరీ వన్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఏజెన్సీ ప్రాంతానికి వెళ్లాల్సి వచ్చింది. ఎస్‌జిటి బదిలీలు మంగళవారం ఉదయం జరగడంతో వారంతా పనిచేసిన చోట రిలీవ్ అయి బుధవారం నుంచి కేటాయించిన పాఠశాలల్లో రిపోర్ట్ చేయాలని విద్యాశాఖాధికారులు చెబుతున్నారు. బదిలీ ప్రక్రియ ఆదివారం నాటికి పూర్తిచేసి పాఠశాలలు పున:ప్రారంభం నాటికి వారంతా ఆయా పాఠశాలల్లో జాయిన్‌కావాల్సివుంది. కానీ బదిలీల్లో రెండ్రోజులు జాప్యం చోటుచేసుకుంది. బదిలీపై ఏజెన్సీ వెళ్తున్న ఉపాధ్యాయుల్లో మహిళా ఉపాధ్యాయులు ఎక్కువ మంది వున్నారు. గతంలో జిఒ 3 ఏజెన్సీలో అమల్లో ఉండడంతో నగరం, మైదాన ప్రాంత పరిధిలో ఉపాధ్యాయ బదిలీలు జరిగేవి. ప్రభుత్వ విధానాలు వల్ల ఆ వెసులుబాటులన్నీ పోయి, కొత్త సమస్యలు ముందుకొచ్చాయి. మైదాన ప్రాంతంలో ఖాళీలను బ్లాక్ చేయడంతో నగర ప్రాంతంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అనివార్యంగా బదిలీపై ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల ప్రాంతాలకు వెళ్లాల్సివస్తోంది. బదిలీ అయిన ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు, హిందీ, మిగతా 2లో..

ప్లాస్టిక్‌పై కొనసాగుతున్న దాడులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు ఆధ్వర్యంలో నిషేధిత ప్లాస్టిక్ కలిగి ఉన్న దుకాణాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాల దాడులు మంగళవారం కుడా కొనసాగాయి. ఈ దాడుల్లో సుమారు 51 దుకాణాల నుంచి 91.3 కేజీల ప్లాస్టిక్‌తో పాటు రూ.1.05 లక్షల అపరాధ రుసుం వసూలు చేశమని అదనపు కమిషనర్ తెలిపారు. విశాఖ నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నట్టు వెల్లడించారు. నగర పరిధిలో చిన్నా, పెద్ద దుకాణదారులు నిషేధిత ప్లాస్టిక్‌ను అమ్మడం, వాడడం చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మాతృ మరణాల నివారణపై దృష్టి

▶ వార్త 4లో..

ఘనంగా రామునాయుడు వర్థంతి

▶ వార్త 4లో..

జగనన్న విద్యాకానుక పంపిణీ

▶ వార్త 3లో..

పలు రైళ్లు రద్దు, దారి మళ్లింపు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ డివిజన్‌లో రైల్వే మౌలిక సదుపాయాల పనుల కారణంగా పలు రైళ్లను రద్దు చేస్తున్నామని, మరికొన్ని రైళు దారి మళ్లించిన మార్గంలో నడుస్తాయని రైల్వే శాఖ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె.త్రిపాఠి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు 07467/07466 విశాఖపట్నం -రాజమండ్రి - విశాఖపట్నం ప్యాసింజర్ ప్రత్యేక రైళ్ళు, 17267/17268 కాకినాడ-విశాఖపట్నం - కాకినాడ ఎక్స్‌ప్రెస్ రైళ్లను జూన్ 12 నుంచి 18 వరకు రద్దు చేశారు. అలాగే 17240 విశాఖపట్నం - గుంటూరు సింహాద్రి ఎక్స్‌ప్రెస్ జూన్ 14, 17, 18 తేదీల్లోనూ, 13351 ధన్‌బాద్-అలెప్పీ బొకారో ఎక్స్‌ప్రెస్ జూన్ 13, 16, 17 తేదీల్లోనూ, 12889 టాటా నగర్ - ఎస్ఎంవి బెంగళూరు ఎక్స్‌ప్రెస్ జూన్ 16, 18637 హటియా - ఎస్ఎంవి బెంగళూరు ఎక్స్‌ప్రెస్ జూన్ 17, 12835 హటియా- ఎస్ఎంవి బెంగళూరు ఎక్స్‌ప్రెస్ జూన్ 13న నిడదవోలు-భీమవరం టౌన్-గుడివాడ-విజయవాడ మీదుగా దారి మళ్లించిన మార్గంలో మిగతా 2లో..

సివిల్స్ విజేతలు ఉత్తమ సేవలందించాలి

ఆశ్రితను అభినందిస్తున్న అతిథులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : సివిల్ సర్వీసెస్‌కు ఎంపికైన వారు విధుల్లో చేరాక చిరస్థాయిగా నిలిచేలా సేవ చేయాలని లయన్స్ బ్లడ్ బ్యాంకు కార్యదర్శి ఎన్.దుర్గాప్రసాద్ కోరారు. యుపిఎస్‌సి సివిల్ సర్వీసెస్ ఫలితాల్లో 315వ ర్యాంకు పొందిన విశాఖపట్నం జిల్లాకు చెందిన ఎన్.ఆశ్రితకు మంగళవారం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విజేతకు అభినందనలు తెలిపారు. అభ్యర్థులు ఉద్యోగాలు పొందిన తరువాత మూలాలు మరిచిపోరాదని, ప్రజలతో మమేకమై ఉండాలని కోరారు. కొన్ని వేల జీవితాలను ప్రభావితం చేస్తారుగనుక బాధ్యతగా వ్యవహరించాలన్నారు. కొత్తగా సివిల్ సర్వీసెస్‌కు సన్నద్ధమయ్యేవారు సామాజిక స్పృహ కలిగి ఉండాలన్నారు. సంకల్పిస్తే మనిషి సాధించలేనిది ఏమీ లేదని, విశ్వాసంతో అడుగు వేయాలని అన్నారు. విజయం అంటే ఎక్కడి నుంచో రాదని ఎవరికివారు తమ జీవితాన్ని ఉన్నతంగా సఫలీకృతం చేసుకోవడమే నిజమైన విజయమని పేర్కొన్నారు. విశాఖ పౌర గ్రంథాలయ కార్యదర్శి డిఎస్.వర్మ మాట్లాడుతూ లక్షలాది మంది దరఖాస్తు చేసుకునే పరీక్షల్లో కేవలం వందల్లో మాత్రమే ఎంపిక ఉంటుందని, అన్నింటినీ దాటుకుని ముందుకు సాగాలంటే మిగతా 2లో..

TSR & TBK DEGREE & P.G. COLLEGE
Affiliated to Andhra University, Approved by UGC & NAAC
4 YEARS U.G Courses
B.Sc (Honours)
* B.Sc Animation
* B.Sc Artificial Intelligence & Robotics
* B.Sc Data Science
* B.Sc Computer Science
* B.Sc Mathematics
* B.Sc Physics
* B.Sc Chemistry
* B.Sc Zoology
* B.Sc Bioinformatics
* B.Sc Bio-Technology
* B.Sc Microbiology
B.B.A (Honours)
* Digital Marketing
* Business Analytics
B.C.A (Honours)
B.Com (Honours)
* Computer Applications
M.Sc (P.G. Courses)
* Microbiology
* Analytical Chemistry
* Organic Chemistry
* Zoology
ADMISSIONS OPEN 2023 - 24
HOSTEL FOR GIRLS
Website: www.tsrtbkcollege.com
Srinagar, Gajuwaka, Visakhapatnam - 26.
Ph: 0891-2759920, 93464 34347, 94406 31628, 99853 02755

మొదటి పేజీ తరువాయి..

ఫిషింగ్ హార్బర్‌లో వేటకు సిద్ధమైన బోట్లు

నేటితో నిషేధం సరి

చేయకపోవడం వంటి కారణాలు వల్ల వీరికి డబ్బులు పడలేదు. భరోసా జమకాకపోవడానికి అడ్డంకిగా మారిన సమస్యలను గ్రామ సచివాలయంలో పిషరీష్ అసిస్టెంట్‌ను సంప్రదించి పరిష్కరించు కోగలిగితే వారికి కూడా డబ్బులు జమకానున్నాయి. గతేడాది 10,280 మందికి మత్స్యకార భరోసా లభించగా, ఈ ఏడాది భరోసాకు అర్హులను గుర్తించే పని మార్చి నుంచి చేపట్టడంతో సకాలంలో అర్హుల జాబితాను మత్స్యశాఖాధికారులు తయారు చేశారు. 110 బోట్లలో వలసవెళ్లిన మత్స్యకారులు నష్టపోకుండా వారి వివరాలు సేకరించి జాబితాను తయారుచేయడంతో గతేడాది కంటే ఈ ఏడాది అదనంగా 831 మందికి మత్స్యకార భరోసా అందింది. అర్హతలుండీ భరోసా అందని మత్స్యకారుల ఫిషరీస్ అసిస్టెంట్‌ను కలిసి వివరాలు నమోదు చేయించుకుంటే వారికి కూడా భరోసా అందనుందని అధికారులు చెబుతున్నారు.

భీమునిపట్నం : విశాఖ జిల్లా భీమునిపట్నం మండలంలో అటు అన్నవరం మొదలుకొని ఇటు జివిఎంసి నాలుగో వార్డు పరిధి మంగమారిపేట వరకూ సుమారు 18 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉంది. దీనికి ఆనుకుని ఉన్న 14 మత్స్యకార గ్రామాల్లో 289 మోటారు బోట్లు, 187 తెప్పలు ఉన్నాయి. వేట నిషేధం ముగియనుండటంతో ఇవన్నీ సంద్రంలోకి వెళ్లనున్నాయి. ఇప్పటికే వేట సామగ్రిని మత్స్యకారులు సిద్ధం చేసుకున్నారు.

సివిల్స్ విజేతలు ఉత్తమ సేవలందించాలి

మేధస్సుతో పాటు మనోబలం కూడా అవసరమని అన్నారు. యువత టెక్నాలజీని సరైన మార్గంలో వినియోగించుకోవాలని కోరారు. అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో అందిస్తున్న సేవలను, యువత కోసం చేపడుతున్న అవగాహనా కార్యక్రమాలను, పోటీ పరీక్షలకు అందిస్తున్న శిక్షణా తరగతులను అభినందించారు. సన్మాన గ్రహీత ఎన్.ఆశ్రిత మాట్లాడుతూ మూడో ప్రయత్నంలో సివిల్స్‌లో విజయం సాధించినట్లు తెలిపారు. సివిల్స్ సాధించాలంటే కోచింగ్ అవసరమనేది అపోహ మాత్రమేనని, సరైన గైడెన్స్ ఉంటే సొంతగానూ సన్నద్ధం కావొచ్చని తెలిపారు. కుటుంబ ప్రోత్సాహం కూడా చాలా అవసరమని చెప్పారు. కచ్చితమైన ప్రణాళికతో సాగడం ద్వారా లక్ష్యాన్ని చేరడం సులభమవుతుందన్నారు. అల్లూరి స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె.అభిమన్యు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సన్మాన గ్రహీత ఆశ్రిత, ఆమె కుటుంబ సభ్యులు, యువతీ యువకులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌పై కొనసాగుతున్న దాడులు

తెలుగు పండిట్‌లు, పిఇటిలు బదిలీ అయిన పాఠశాలల్లో జాయినయ్యారని విశాఖపట్నం జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళ తెలిపారు. ఎస్‌జిటిలు బుధవారం నుంచి జాయినవుతారని తెలిపారు.

గతంలో ఎప్పుడూలేని విధంగా నగర పరిధిలో పనిచేసిన ఉపాధ్యాయులను ఏజెన్సీకి బదిలీచేయడంతో వారి కుటుంబాలు తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నాయని యుటిఎఫ్ విశాఖపట్నం అధ్యక్షులు దాసరి నాగేశ్వరరావు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శులు జి.చినబ్బాయ్, టిఆర్.అంబేద్కర్ అన్నారు. మైదాన ప్రాంతంలోని ఖాళీలను చూపించి, ఉపాధ్యాయులకు ఉపశమనం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

పలు రైళ్లు రద్దు, దారి మళ్లింపు

నడుస్తుంది. కావున ఈ రైళ్లు తాడేపల్లిగూడెం, భీమడోలు, ఏలూరు, పవర్‌పేట్, నూజివీడు స్టేషన్ల మీదుగా ప్రయాణించవు.

ఖరగ్‌పూర్ డివిజన్‌లో కొనసాగుతున్న రైళ్ల రద్దు

ఈ నెల 3న జరిగిన కోరమండల్ ప్రమాదంలో దెబ్బతిన్న ఖరగ్‌పూర్ డివిజన్‌లో ఖరగ్‌పూర్-భద్రక్ సెక్షన్‌లోని బహనాగ బజార్ స్టేషన్‌లో ట్రాక్ నిర్వహణ పనుల కారణంగా మరొక 15 రైళ్లను రద్దు చేస్తున్నట్టు రైల్వే శాఖ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె.త్రిపాఠి తెలిపారు. జూన్ 14న 22854 విశాఖపట్నం-షాలిమార్ ఎక్స్‌ప్రెస్, 12773 షాలిమార్-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్, 22849 షాలిమార్-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్, 22831 హౌరా-శ్రీ ఎస్ ప్రశాంతి నిలయం ఎక్స్‌ప్రెస్, 12842 ఎంజిఆర్ చెన్నై సెంట్రల్-షాలిమార్ కోరమాండల్ ఎక్స్‌ప్రెస్, 22842 తాంబరం - సంత్రాగచ్చి ఎక్స్‌ప్రెస్, 12868 పుదుచ్చేరి - హౌరా వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, జూన్ 15న 22888 ఎస్‌ఎంవి బెంగళూరు-హౌరా ఎక్స్‌ప్రెస్, 18045 షాలిమార్-హైదరాబాద్ ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్, 22603 ఖరగ్‌పూర్-విల్లుపురం-ఎక్స్‌ప్రెస్, 22874 విశాఖపట్నం- దిబ్రూఘర్ దిఘా ఎక్స్‌ప్రెస్, 07047 దిబ్రూఘర్ - సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్, 22808 ఎంజిఆర్ చెన్నై సెంట్రల్ - హౌరా షాలిమార్ ఎక్స్‌ప్రెస్ జూన్ 16న 22850 సికింద్రాబాద్-షాలిమార్ ఎక్స్‌ప్రెస్, 22832 శ్రీ ఎస్ ప్రశాంతి నిలయం - హౌరా ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేస్తున్నామని తెలిపారు.

పారిశుధ్య కార్మికుల సమ్మెకు మద్దతు ఇవ్వండి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : పారిశుధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను జివిఎంసి యాజమాన్యం మినిట్స్‌లో అంగీకరించి అమలు చేయని కారణంగా ఈ నెల 19 నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నామని, అందుకు మద్దతునివ్వాలని కోరుతూ గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబును ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే స్పందిస్తూ ఈ నెల 18లోగా సమస్యలను పాలకవర్గం పరిష్కరించాలన్నారు. కార్మికులు నిరవధిక సమ్మెకు వెళితే ప్రభుత్వమే సమాధానం చెప్పాల్సి ఉంటుందని తెలిపారు. సమ్మె అజెండాపై వెంటనే కౌన్సిల్ సమావేశం పెట్టాలని పాలకవర్గాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పి.వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు జెఅర్.నాయుడు, పి.అనిల్ కుమార్, అశోక్, ఎన్.రాజు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వెలగపూడికి వినతిపత్రం అందజేస్తున్న జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు

నగరం నడిబొడ్డున పేలుళ్లు తగవు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ నగరంలోని సిరిపురంలో సిబిసిఎన్‌సి స్థలంలో భవన నిర్మాణాల కోసం బండ రాళ్లను పేల్చనున్నారని తెలిసి ఆ ప్రాంతంలోని అపార్టుమెంట్ వాసులు, కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారని వార్వా, నివాస్ ప్రతినిధులు బిబి.గణేష్, పిట్టా నారాయణ మూర్తి తెలిపారు. నగర నడిబొడ్డున పేలుళ్లు తగవంటూ మంగళవారం ఓ ప్రకటనలో నగర మేయర్, జివిఎంసి కమిషనర్లకు విజ్ఞప్తి చేశారు. పేలుళ్లు జరిగే సిరిపురం ప్రాంతమంతా అపార్టుమెంట్లు, వాణిజ్య సముదాయాలతో నిండి ఉందని, నిత్యం రోడ్లన్నీ వాహనాలతో రద్దీగా ఉంటాయని, ఇటువంటి స్థలంలో బాంబులు, డిటోనేటర్లతో పేలుళ్లు జరిపితే ఆ ప్రాంతవాసులు ఇబ్బందులకు గురవుతారని పేర్కొన్నారు.

పేలుళ్లు వల్ల వచ్చే ప్రకంపనలకు ఆ చుట్టుపక్కల ఉండే అపార్ట్‌మెంట్లు, భవనాలు, వాటి పునాదులు దెబ్బతినే ప్రమాదముందని తెలిపారు. పర్యావరణ సమస్యలూ తలెత్తుతాయన్నారు. చుట్టుపక్కల భవనాల్లో ఉండే వృద్ధులకు, జబ్బుతో ఉన్నవారికి ఈ పేలుళ్ళ శబ్దాలు హాని కలిగించే అవకాశముందన్నారు. ఈ నేపథ్యంలో ఆ అంశంపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నేడు మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి పాడేరు:- ప్రపంచ రక్త దాతల దినోత్సవం ఈసందర్భంగా ఈనెల 14న బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ రక్తదాన శిబిరానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపునిచ్చారు.ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం పాడేరు, రాష్ట్ర ప్రాణదాత సేవ పురస్కార్ అవార్డు గ్రహీత గణేష్ కొమ్మోజు సహకారంతో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుత వేసవి కాలంలో రక్తనిధి కేంద్రాలలో రక్తం కొరత ఉందని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ కృష్ణారావు తెలిపిన మేరకు, కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఎ పిఒ వి అభిషేక్ రక్తదాన శిబిరం నిర్వహణకు ఆదేశించారు. రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంకు సౌజన్యంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు నిర్వహించే మెగా రక్తదాన శిబిరంలో ప్రజలందరు పాల్గొని, రక్తం దానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

రక్తదాతలకు ప్రశంసలు

రక్తదానం చేస్తున్న యువకులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల క్యాషియర్, మీడియా మేనేజర్ తోటకూర గంగాధర్ కుమారుడు, బాల గణితావధాని టివిఎస్ఎస్.సాయి వంశీ, అతని మిత్రులు రక్తదానం చేసి పలువురి ప్రశంసలు అందుకున్నారు. వైజాగ్ గాయత్రి విద్యా పరిషత్‌లో ఇంజినీరింగ్ తృతీయ సంవత్సరం చదువు తున్న సాయి వంశీ, అతని మిత్రులు ఎల్.హేమంత్ కుమార్, పి.జగదీశ్ రక్తదానం చేసి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాల కోటేశ్వరరావు, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ గోవింద రావు, తదితరులు మాట్లా డుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ సంవత్సరంలో కనీసం రెండు సార్లు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తదాతలను అభినందించారు.

గ్రంథాలయ సంస్థ బడ్జెట్‌పై సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జిల్లా గ్రంథాలయ సంస్థ ఆర్థిక సంవత్సర బడ్జెట్ సర్వసభ్య సమావేశం కొండా రమాదేవి అధ్యక్షతన జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో మంగళవారం జరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి పౌర గ్రంథాలయ శాఖా సంచాలకుల వారు ఆమోదించి పంపించిన వివిధ పద్దుల కింద మొత్తాలను ఖర్చు చేసేందుకు ఈ సమావేశం చేపట్టారు. ఆ మొత్తాలకు ఆమోదం లభించింది. సమావేశంలో గ్రంథాలయ సంస్థ సభ్యులు, ఎడి (స్కీమ్స్) ఎ.ఎ.జ్యోతి, వయోజన విద్య ఉపసంచాలకులు ఎస్.సుబ్రమణ్య వర్మ, జిల్లా పంచాయతీ అధికారి ఎం.వాసు, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్‌సిహెచ్.వెంకటరావు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న రమాదేవి తదితరులు

CPC ఆ22 రూ4లు ప్రకారం నోటీసు
మహారాజశ్రీ చోడవరం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి దివ్యసముఖమునకు
I.A. No.69/2023 A.S.No. 7/2013

బిట్వీన్:
వల్లభవజ్జుల ప్రసాదరావు ... పిటిషనరు
అండ్:
వల్లభవజ్జుల లక్ష్మీనరసింహమూర్తి వగైరాలు ... రెస్పాండెంట్లు

టు:
ఆర్-19: అత్తిలి శ్రీనివాసరావు, తండ్రి శంకరరావు
ఆర్-20: అత్తిలి సూర్యప్రకాష్ తండ్రి శంకరరావు
ఆర్-21: అత్తిలి నాగేంద్ర, తండ్రి శంకరరావు
జ్న 3రు సా॥ అన్నవరం వీధి, చోడవరం గ్రామము, చోడవరం మండలం.

అనువారలుకు తెలియజేయునది ఏమనగా పై నెంబరులో చనిపోయిన 9వ రెస్పాండెంట్కు వారసులు గాను 19 టు 21 రెస్పాండెంట్లును వారసులుగా చేర్పించకోరి పైనెంబరు పిటిషనరు పై అప్పిలులో పిటిషను దాఖలు చేసియున్నారు. అందు విషయమై మీకు ఎటువంటి ఆక్షేపనలు వున్నచో పై కోర్టు వారి ఎదుట **తే:19-06-2023 ఉదయం 10-30 ని॥** కోర్టు వారి ఎదుట హాజరుఅయి మీకు గల ఆక్షేపణలు తెలియపర్చువలెను. లేనిచో మీ పరోక్షమందు తీర్మాణించడమగును.

బి.వి.బి.జగన్నాధరావు
చోడవరం పిటిషనరు తరపు అడ్వకేట్
తే:13-6-23 చోడవరం

పార్కుల్లో మౌలిక సదుపాయాలకు కృషి

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఒకటో జోన్ పరిధిలో జివిఎంసి నిర్వహణలో ఉన్న పార్కుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. రూ.19 లక్షలతో జివిఎంసి రెండో వార్డు పరిధి గొల్లలపాలెం ఇండోర్ స్టేడియం మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పనకు, మూడో వార్డు పరిధి జమ్మిచెరువు పార్కు అభివృద్ధిలో భాగంగా రూ.85 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మేయర్ గొలగాని హరివెంకటకుమారితో కలిసి మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. పార్కులో సరిపడా విద్యుత్ లైట్లు లేక సందర్శకులు ఇబ్బంది పడుతున్నట్లు వాకర్స్ క్లబ్ సభ్యులు, కొందరు సందర్శకులు ఎమ్మెల్యే, మేయర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు మేయర్ సానుకూలంగా స్పందిస్తూ అదనంగా విద్యుత్ లైట్ల ఏర్పాటుకు రూ.30 లక్షలు కేటాయిస్తున్నట్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మూడో వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, కో-ఆప్షన్ సభ్యులు కొప్పల ప్రభావతి, జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, ఎఇ సుమన్, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

జమ్మిచెరువు పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి, మేయర్ హరివెంకటకుమారి

నేరాలు ఘోరాలు

విద్యుదాఘాతంతో కాంట్రాక్ట్ కార్మికుడు మృతి

ప్రజాశక్తి-ఉక్కునగరం : స్టీల్‌ప్లాంట్ సింటర్ ప్లాంట్‌లో వెల్డింగ్ పనులు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై కాంట్రాక్టు కార్మికుడు మృతి చెందాడు. పెదగంట్యాడ మండలం సిద్దేశ్వరం గ్రామానికి చెందిన గోందేశి రాజు (32) సింటర్‌ప్లాంట్‌లో రమణరాజు కాంట్రాక్టర్ వద్ద పనిచేస్తున్నాడు. మంగళవారం సాయంత్రం సింటర్‌ప్లాంట్‌లో విధులు నిర్వహిస్తుండగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. తోటి ఉద్యోగులు వెంటనే కోకోఒవేన్ వద్ద ఉన్న ఫస్ట్ ఎయిడ్ సెంటర్ వద్దకు తరలించారు. చికిత్సకు స్పందించకపోవడంతో మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కార్మికుని మృతిపై ఉక్కునగరం పోలీసులకు, మృతుని కుటుంబ సభ్యులకు అధికారులు సమాచారం అందించారు. పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మతదేహాన్ని కెజిహెచ్‌కు తరలించారు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంట్రాక్టర్‌తో చర్చలు జరుగుతున్నాయి.

మిస్సింగ్ కేసు ఛేదించిన పోలీసులు

ప్రజాశక్తి -గోపాలపట్నం : మిస్సింగ్ కేసును పోలీసులు ఛేదించారు. దీనికి సంబంధించి గోపాలపట్నం పోలీసుల కథనం ప్రకారం... పాడి మేఘన తన కుటుంబ సభ్యులతో కలిసి సింహాచలం దరి గోసాల వద్ద నివాసముంటున్నారు. ఈమె పదవ తరగతి వరకు చదివింది. తల్లి రామలక్ష్మి ఓ ఆసుపత్రిలో అటెండర్‌గా పనిచేస్తున్నారు. ఆమె విధులకు వెళ్లిన తర్వాత, సోదరులు నిద్రిస్తున్న సమయంలో మేఘన ఇంట్లో నుంచి బయటికి వెళ్లిపోయారు. ఈ ఘటనపై తల్లి ఫిర్యాదుచేయడంతో గోపాలపట్నం పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేశారు. మేఘన సెల్‌ఫోన్ లొకేషన్ ఆధారంగా చోడవరంలో ఉన్నట్లు గుర్తించారు. అక్కడికి పోలీసులు పంపించి ఆమెను పట్టుకున్నారు.

తాగునీటి సరఫరాలో మార్పులు

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి ఒకటో జోన్ పరిధిలో కుళాయిల ద్వారా తాగు నీటి సరఫరా సమయంలో స్వల్ప మార్పులు చేసినట్లు జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తగరపువలస వెంకటేశ్వర మెట్ట వద్ద ఉన్న 1800 కెఎల్ రిజర్వాయర్ మరమ్మతు నిమిత్తం పంపింగ్ నిలిపివేసినట్లు పేర్కొన్నారు. మరమ్మతు పనులు పూర్తయ్యేవరకూ తాగు నీటి సరఫరా సమయంలో మార్పులు చేసినట్లు వివరించారు. తగరపువలస ఏరియాలో ఇప్పటి వరకూ ఉదయం 5.30 గంటల నుంచి 10.30 గంటల వరకు తాగునీరు సరఫరా చేయగా, ప్రస్తుతం ఉదయం 8 గంటల నుంచి సరఫరా చేసేందుకు సమయం మార్చినట్లు పేర్కొన్నారు. చిట్టివలస పరిసర ప్రాంతాల్లో యథావిధిగానే తాగు నీరు సరఫరా జరుగుతుందన్నారు. భీమిలి ప్రాంతంలో ఇప్పటి వరకు ఉదయం 5 నుంచి 7.30 గంటల వరకు తాగు నీరు సరఫరా చేయగా, ఇక నుంచి ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. తాగు నీటి సరఫరా సమయంలో జరిగిన స్వల్ప మార్పులను గమనించి ప్రజలు సహకరించాలని కోరారు.

ఘనంగా పైడితల్లమ్మ పండగ

ప్రజాశక్తి-సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి సోదరి అడవివరం గ్రామ దేవత పైడితల్లి అమ్మవారి పండగను మంగళవారం అత్యంత వైభవంగా దేవస్థానం అధికారులు, గ్రామస్తులు సంయుక్తంగా నిర్వహించారు. అమ్మవారి పండుగ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా పుష్పాలంకరణ చేసి గ్రామమంతా విద్యుత్ దీపాలంకరణతో తీర్చిదిద్దారు. వేకువ జాము నుంచే మహిళలు అమ్మవారికి పసుపు, కుంకుమలను సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. దర్శనానికి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలకుండా దేవస్థానం అధికారులు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేశారు. దర్శన అనంతరం వచ్చే భక్తులకు ఉచిత ప్రసాదాలు అందించారు. పైడితలమ్మకు దేవస్థానం తరపున డిప్యూటి ఈవో సుజాత, ఎఇఒ నరసింహంరాజు, సూపరిండెంట్ పాలూరి నర్సింగరావు అమ్మవారికి వస్త్రాలు, పసుపు కుంకమలు సమర్పించారు. అమ్మవారిని భక్తులతో పాటు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, అడవి వరం సహకార పరపతి సంఘం అధ్యక్షులు కర్రి అప్పలస్వామి, 98వ వార్డు కార్పొరేటర్ పీవీ.నరసింహం, వైసిపి, టిడిపి, జనసేన పార్టీల నాయకులు అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు. సాయంత్రం ప్రధాన రాజకీయ పార్టీల ఆధ్వర్యాన పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి ఊరేగింపు అనంతరం ఘట్టాలు ఆలయానికి చేరుకోవడంతో పండగ మహోత్సవం ముగిసింది.

క్రికెట్‌లో ప్రతిభ చూపిన విద్యార్థినికి అభినందనలు

వెన్నెల మోహనను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - ఆరిలోవ : విజయనగరంలో ఈ నెల 4 నుంచి 11వ తేదీ వరకు జరిగిన ఆంధ్ర ప్రీమియర్ లీగ్ మహిళల క్రికెట్ టోర్నీలో అత్యధిక వికెట్లు తీసి పర్పుల్ క్యాప్ సాధించిన తోటగరువు ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని వెన్నెల మోహనను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. వెన్నెలకు క్రికెట్ కోచ్‌గా వ్యవహరించిన కంచిపాటి బొర్రయ్య మాట్లాడుతూ, వెన్నెల మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. వెన్నెలను అభినందించిన వారిలో తోటగరువు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జికెడి భవాని, వ్యాయామ ఉపాధ్యాయులు వి.శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

జగనన్న విద్యాకానుక పంపిణీ

ప్రజాశక్తి-యంత్రాంగం

జగనన్న విద్యా కానుకలను రెండో రోజూ పాఠశాలల్లో పంపిణీచేశారు.

పద్మనాభం : మండలంలోని రెడ్డిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జగనన్న విద్యా కానుకల పంపిణీని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి శంకరరావు ఏర్పాటుచేశారు. ఎంపిపి కె.రాంబాబు ముఖ్య అతిథిగా హాజరై విద్యా కానుకలను పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ, విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ శివరాణి, జడ్‌పిటిసి సభ్యులు ఎ.గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం : మండలంలోని గంభీరం ఎంపీపీ స్కూల్లో జగనన్న విద్యాకానుక కిట్‌లను వైస్ ఎంపిపి బొట్ట ధనలక్ష్మీరామకృష్ణ ద్వారా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆరిలోవ : జివిఎంసి 13వ వార్డు ఆరిలోవ కాలనీలోని మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను కార్పొరేటర్ కెల్ల సునీతసత్యనారాయణ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.రాజు, ఉపాధ్యాయులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పిఎం పాలెం : 6వ వార్డు పరిధి చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థులకు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్క విద్యార్థినీ ఉన్నత స్థాయిలో చూడాలన్నదే జగనన్న లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజబాబు, నగరాల చైర్‌పర్సన్ పిళ్ళా సుజాతసత్యనారాయణ, 5, 6, 7 వార్డుల వైసిపి అధ్యక్షులు పోతిన హనుమంతరావు, బొట్టా అప్పలరాజు, పోతిన శ్రీనివాసరావు, పిళ్ళా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్ళా సూరిబాబు, వాండ్రాశి రవి, గుంటుబోయిన సంజీవ్ యాదవ్, పిల్లా రమణ, నగరాల డైరెక్టర్ కురిటి లోహిత్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కశింకోట : ప్రతి విద్యార్థి చదువులో ముందుండాలని ఎంపిపి కలగా లక్ష్మి అన్నారు. మండలంలోని తాళ్ళపాలెం హైస్కూల్ విద్యార్థులకు మంగళవారం జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కలగా గున్నయ్యనాయుడు, రెల్లి నాగయమ్మ, పాఠశాల హెచ్‌ఎం విజయలక్ష్మి సుమన్, ఎంపిటిసి లగిశెట్టి భవానీ, మాజీ సర్పంచ్

చంద్రంపాలెం పాఠశాలలో విద్యాకానుకలు అందజేస్తున్న ముత్తంశెట్టి

చిన్ని వల్లభ నారాయణరావు, వైసిపి నాయకులు లగిశెట్టి గణేష్, ఇందలి ముసలి నాయుడు, చిన్ని రాజీవ్ పాల్గొన్నారు. నరిశింగబిల్లి హైస్కూల్‌లో కిట్లు పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ కొన అరుణ, వైసిపి నాయకులు కొన నాగేశ్వరరావు, కొన వెంకట నాగ సత్యనారాయణ, హైస్కూల్ కమిటీ చైర్మన్ సేనాపతి నాగలక్ష్మి, మజ్జి ప్రసాదరావు పాల్గొన్నారు.

పరవాడ : మండలంలోని ముత్యాలమ్మపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్, ముత్యాలమ్మపాలెం, దిబ్బపాలెం, జాలారిపేట మండల పరిషత్ పాఠశాలల్లో విద్యా కానుక కిట్లును గ్రామ సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, పంచాయతీ కార్యదర్శి సోమినాయుడు, మండల కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న, సూరాడ ముత్యాలరావు, ఒలిశెట్టి పోలమ్మ, ఒలిశెట్టి తాతారావు పాల్గొన్నారు.

మునగపాక రూరల్ : మండలంలోని తోటాడ జెడ్పి హైస్కూలులో జగనన్న విద్యా కానుక కిట్లను మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బి.కుమార్, సర్పంచ్ దొడ్డి మంగవేణి, ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి, ఆర్ఈసీఎస్ మాజీ డైరెక్టర్ దొడ్డి బాలాజీ, స్కూల్ కమిటీ చైర్మన్ సూరిశెట్టి భాస్కరరావు, దొడ్డి కోటేశ్వరరావు, ఉప సర్పంచ్ కొత్తలంక లక్ష్మి త్రినాధ్, బొడ్డేటి శ్రీనివాస్, సచివాలయ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ కాండ్రేగుల వెంకట్ రెడ్డి, పాల్గొన్నారు.

నక్కపల్లి : విద్యాభివద్ధికి జగనన్న ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. మండలంలోని పెదబోదుగల్లం హైస్కూల్‌లో నియోజకవర్గ స్థాయిలో జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు రాగిజావ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు,నేడు ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేశామని, పాఠశాల పున:ప్రారంభం రోజునే విద్యార్థులకు జగనన్న విద్యా కానుకకిట్లు అందజేస్తున్నామన్నారు.

కార్యక్రమంలో ఎంఇఒలు డివిడి ప్రసాద్, మూర్తి, రాష్ట్ర పట్టణ నైపుణ్యాభివృద్ధి సంస్థ డైరక్టర్ వీసం రామకృష్ణ, ఎంపిపి రత్నం, జెడ్‌పిటిసి సభ్యురాలు కాసులమ్మ , మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఈశ్వరరావు, సర్పంచ్ మున్నిషా, బేగం, మండల పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, నాయకులు నరసింహమూర్తి, తాతబాబు, శేషారత్నం, చోడిశెట్టి సత్యనారాయణ, ఉపాధ్యాయులు ఎన్‌విఎస్.ఆచార్యులు, కుమారి, పాల్గుణరావు, చిన్నారావు, కె.రమేష్‌బాబు, సిఆర్.పి.గంగేశ్వరరావు పాల్గొన్నారు.

కోటవురట్ల,: మండల కేంద్రం లోనిజిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో విద్యార్థులకు విద్యాకానుక కిట్లను జెడ్‌పిటిసి ఉమాదేవి, ఎంఇఒ అప్పారావు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ మండలంలో 4026 మంది విద్యార్థులకు విద్యా కిట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ విశ్వనాథరావు, స్థానిక ఎంపిటిసి సూర్యారావు, మాజీ వైస్ ఎంపిపి సత్యనారాయణ రాజు, ఎఒ చంద్రశేఖర్, వైసిపి నాయకులు సత్యనారాయణ పాల్గొన్నారు.

చీడికాడ : మండలంలోనిచీడికాడ, మంచాల గుంటు కొత్తూరు, అర్జున్ గిరి గ్రామాల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను మంగళవారం పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు లెక్కల ప్రసాద్, ఎస్ వెంకటరావు, బొబ్బిలి వరహామూర్తి ఆధ్వర్యంలో పంపిణీ జరిగింది.

రోలుగుంట : విద్యా వ్యవస్థ బలోపేతానికి వైసిపి ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. కుసర్లపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జగనన్న విద్యా కానుక పంపిణీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు మడ్డు అప్పలనాయుడు, సంబంధిత అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

కుసర్లపూడిలో విద్యాకానుకల పంపిణీలో మాట్లాడుతున్న ధర్మశ్రీ

స్టీల్‌ప్లాంట్‌లో బొప్పాయి పెంపకం

ప్రజాశక్తి-ఉక్కునగరం : టౌన్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ అగ్రో-ఫారెస్ట్రీ విభాగం ఆధ్వర్యాన ఉక్కునగరంలోని ఎకరం భూమిలో 1000 బొప్పాయి మొక్కలను నాటే కార్యక్రమాన్ని హెచ్‌ఆర్ సిజిఎం జి.గాంధీ ప్రారంభించారు. ఆదాయ ఉత్పత్తికి, ఆర్ఐఎన్ఎల్‌లో పచ్చదనాన్ని కాపాడుతూ ఖాళీగా ఉన్న భూమిని సద్వినియోగం చేసుకున్నందుకు ఆర్ఐఎన్ఎల్ అగ్రో-ఫారెస్ట్రీ విభాగ సభ్యులను సిజిఎం ప్రత్యేకంగా అభినందించారు. థాయ్ రకం బొప్పాయి 4-5 నెలల తర్వాత పండ్లు కాస్తాయని తెలిపారు. టౌన్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌లోని అగ్రో-ఫారెస్ట్రీ విభాగానికి చెందిన సీనియర్ అధికారులతో కలిసి బొప్పాయి మొక్కలను నాటారు.

వాలంటీర్లకు పురస్కారాలు

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 26వ వార్డుకు సంబంధించిన వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని అక్కయ్యపాలెం జయలక్ష్మి కళ్యాణమండపంలో మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు హాజరై వాలంటీర్లకు పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో వాలంటీర్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని తెలిపారు. వైసిపి వార్డు అధ్యక్షులు పీలా వెంకటలక్ష్మి మాట్లాడుతూ, వాలంటీర్లు క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, ఎపిడి దుర్గాప్రసాద్, అమ్మాజీ, పొండద శ్రీను, అనురాగ్, శేషు, శ్యామల, రమాదేవి, సుశీల, విజయ్ పాల్, సలీమ్, నవాబ్, హరి, గౌసియ పాల్గొన్నారు.

గ్రామదేవతలను దర్శించుకున్న అమర్‌నాథ్

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 25వ వార్డు పరిధి సీతమ్మపేటలోని భూలోకమాంబ, కనకమాంబ, పైడిమాంబ గ్రామదేవత అమ్మవార్ల పండగ నేపథ్యంలో మంగళవారం మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఉత్తర నియోజకవర్గ వైసిపి ఎన్నికల పరిశీలకులు చిక్కాల రామారావు, సమన్వయకర్త కెకె.రాజు, ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి అమ్మవార్ల దర్శించుకున్నారు. అనంతరం అమర్‌నాథ్ మాట్లాడుతూ ప్రజలందరూ, సుఖ సంతోషాలతో ఉండాలని, 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి రావాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్, సారిపిల్లి సంతోష్, హరి, సానబోయిన సురేష్ పాల్గొన్నారు.

24వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 24వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డితో కలిసి ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజల సమస్యలనడిగి తెలుసుకున్నారు. అనంతరం కెకె.రాజు మాట్లాడుతూ, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. అవినీతికి తావు లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం అందిస్తుందన్నారు. వార్డులో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషిచేస్తానని చెప్పారు.

పూర్వ విద్యార్థుల వితరణ

ప్రజాశక్తి -గోపాలపట్నం : గోపాలపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-91వ సంవత్సరానికి చెందిన విద్యార్థులు పాఠశాలకు కుర్చీలు సమకూర్చారు. వీటిని స్థానిక ఎమ్మెల్యే గణబాబు ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పూర్వపు విద్యార్థులు చదివిన పాఠశాలను మర్చిపోకుండా ఉపాధ్యాయులకు కుర్చీలు ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. మిగతా విద్యార్థులు కూడా వీరిని స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు సువ్వాడ మురళి, చొప్ప సూర్యనారాయణ రాజు, పైడిరాజు, ఆనందు, శివా, సుగుణ తదితరులు పాల్గొన్నారు

పాఠశాలకు ఎమ్మెల్యే గణబాబు ద్వారా అందించిన కుర్చీలు

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

ప్రజాశక్తి-గాజువాక : నగరంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్‌వర్మ చెప్పారు. జివిఎంసి గాజువాక జోన్ పరిధిలోని 65, 74 వార్డుల్లోని విశాలనగర్, బాంబేకాలనీ, దయాల్‌నగర్, బీసీ రోడ్డు తదితర ప్రాంతాలలో ఆయా కార్పొరేటర్లు బి.నరసింహపాత్రుడు, తిప్పల వంశీరెడ్డి లతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా 65వ వార్డులోని రాజీవ్‌స్టేడియం, రాజరాజేశ్వరి ఓపెన్ ఆడిటోరియం, స్విమ్మింగ్ పూల్ మరమ్మత్తులతోపాటు విశాల్ నగర్‌లోని పార్కు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనం పూర్తిగా శిథిలావస్థలో ఉన్నందున దాని ఆధునీకరణ పనులు, బాంబే కాలనీలోని కాలువల మరమ్మతులు, విశాల్ నగర్‌లోని గెడ్డ ఆధునికీకరణ తదితరాలు చేపట్టాలని కార్పొరేటర్ కమిషనర్‌ను కోరారు. దీనిపై కమిషనర్ స్పందిస్తూ ఇప్పటికే టెండర్ పనులు పూర్తయ్యాయని తెలిపారు. పనులు వెంటనే మొదలు పెట్టేలా చూడాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వార్డులో యుజిడి గోతులను వెంటనే పూడ్చాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

74వ వార్డులో పర్యటిస్తూ పారిశుద్ధ నిర్వహణ సరిగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్, వార్డు సచివాలయ శానిటరీ కార్యదర్శులు వెంటనే పారిశుధ్య పనులు చేపట్టి శుభ్రంగా ఉండేటట్లు చూడాలని ఆదేశించారు. దయాల్‌నగర్‌లో పైపులైన్లు నిత్యం మరమ్మత్తులకు గురవుతున్నాయని వాటికి శాశ్వత పద్ధతిలో పనులు చేపట్టాలని, యుజిడి గోతులు పూడ్చాలని, వీధిలైట్లు సరిగా వెలగడం లేదని స్థానిక కార్పొరేటర్ కమిషనర్ దృష్టికి తీసుకురాగా వెంటనే పనులు చేపట్టాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

బీసీ రోడ్డు ప్రధాన రహదారి మార్జిన్లలో భవన నిర్మాణ వ్యర్థాలు అధికంగా ఉన్నాయని, వాటిని వెంటనే తొలగించి ఆ ప్రాంతానికి కంచె వేయించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాన ఇంజినీరు రవికృష్ణరాజు, పట్టణ ప్రణాళిక అధికారి సునీత, జోనల్ కమిషనర్ సింహాచలం, ఎఎంఒహెచ్ తదితరులు పాల్గొన్నారు.

జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ

గాజువాకలోని ఇండోర్ స్టేడియాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ సాయికాంత్‌వర్మ

ఘనంగా రామునాయుడు వర్థంతి

రామునాయుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న జగ్గునాయుడు తదితరులు

ప్రజాశక్తి- ములగాడ : ప్రజల మనిషి, సిపిఎం మల్కాపురం జోన్ నాయకులు కీర్తిశేషులు ధర్మిరెడ్డి రామునాయుడు రెండో వర్థంతిని 62వ వార్డు పరిధి దుర్గానగర్ గ్రౌండ్ ఆవరణలో నిర్వహించారు. సిపిఎం మల్కాపురంజోన్ నాయకులు కె.పెంటారావు అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి మరడాన జగ్గునాయుడు, 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు రామునాయుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళ లర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ, రామునాయుడు సిపిఎం ఆశయాలకు కట్టుబడి పనిచేసి ప్రజలమనిషిగా గుర్తింపు పొందారన్నారు. వారి కుటుంబానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ, రామునాయుడు ధన్యజీవి అన్నారు. దుర్గానగర్ గ్రామ అధ్యక్షులుగా పదేళ్లపాటు ప్రజలకు ఏనలేని సేవలందించారని, ఇల్లు లేని పేదలకోసం పోరాడి జైలు జీవితం అనుభవించారని తెలిపారు. ఇళ్ల పట్టాలు, రేషన్ కార్డులు, విద్యుత్, రోడ్ల సమస్యపై నిరంతం పనిచేశారని గుర్తుచేశారు. అవినీతికి తావులేకుండా, నిస్వార్థంగా పనిచేయడంతో ప్రజల మనస్సులో ధన్యజీవిగా నిలిచారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా రామునాయుడు స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ వర్థంతి సభలో రామునాయుడు కుమారుడు శ్రీను, కోడలు సత్యవేణి, మనవడు యువకిషోర్, సిపిఎం మాల్కాపురంజోన్ కార్యదర్శి పి.పైడిరాజు, దుర్గానగర్ గ్రామ ప్రెసిడెంట్ బగాది మల్లేశ్వరరావు, గ్రామ పెద్దలు నక్కా సూర్యనారాయణ, అచ్చి శ్రీనివాసరెడ్డి, మెట్ల చిన్నారావు, యూత్ అధ్యక్ష కార్యదర్శులు నడిగట్ల సంతోష్, దాట్ల మహేష్, ఐద్వా జోన్ కార్యదర్శి ఆర్.విమల, పి.వరలక్ష్మి, ఏరియా శాఖ కార్యదర్శి బి.అర్జునరావు, సభ్యులు గణేష్, ఆనంద్ అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

100 అడుగుల రోడ్డులో వృథాగా పోతున్న నీరు

తాగు నీరు వృథా

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి గాజువాక జోనల్ కార్యాలయం సమీపంలోని 100 అడుగుల రోడ్డు వద్ద తాగునీరు వృథాగా పోతోంది. గాజువాక జోనల్ కార్యాలయానికి 20 అడుగుల దూరంలోనే ఈ నీరు వృథాగా పోతోంది. గాజువాక జోనల్ కమిషనర్ ఇదే రహదారిలో రోజుకు ఐదుసార్లు తిరుగుతారు. కానీ వృథాగా పోతున్న నీటిని పట్టించుకోవడంలేదు. వార్డు సచివాలయం కూడా సమీపంలోనే ఉంది. ఆ ఉద్యోగులు కూడా అలానే వెళ్తుంటారు. కానీ ఎవరికీ తాగునీటి వృథాని అరికట్టాలన్న ఆలోచన రాకపోవడం శోచనీయం. తాగు నీరు వృథాగా పోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లీకేజీని అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

విద్యుత్ కోతలు

ప్రజాశక్తి-పెందుర్తి : జివిఎంసి 92వ వార్డు పరిధి బంటా కాలనీ శివారు పద్మనాభనగర్‌లో ఎడాపెడా విద్యుత్ కోతలు విధిస్తున్నారు. విద్యుత్ సరఫరా ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. ఉక్క పోతతో జనాలు అల్లాడుతున్న సమయంలో విద్యుత్ కోతలు పెట్టడం వల్ల చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకవక్క విద్యుత్ చార్జీలు పెంచుతూ మరోకవక్క సరఫరాలో కోతలు పెట్టడంపై జనాలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఏయే సమయాల్లో విద్యుత్ సరఫరాకు కోతలు విధిస్తారో ముందుగా ప్రకటించి ఆ మేరకు కోతలు పెట్టాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

మాతృ మరణాల నివారణపై దృష్టి

ప్రజాశక్తి-సీతమ్మధార : మాతృ మరణాలు లేకుండా పిహెచ్‌సి వైద్యాధికారులు దృష్టి సారించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పి.జగదీశ్వరరావు చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయ సమావేశ మందిరంలో మాతృ మరణాలపై మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో శ్రీకాంత్‌నగర్ పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో ఒక మాతృ మరణంపై ఆరోగ్య కేంద్రం వైద్యులు, ఎఎన్ఎంలతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చర్చించారు. గర్భిణిగా నమోదు అయినప్పటి నుంచి ప్రసవించే వరకు, ప్రసవానంతర సేవలు సక్రమంగా అందేలా చూడాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో డిఐఒ డాక్టర్ ఎస్.జీవనరాణి, ఐసిడిఎస్ పీడీ వెంకటలక్ష్మి, డాక్టర్ ఉషా ప్రసాద్, గైనకాలజిస్టులు శ్యామల, సువర్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీలక్ష్మి, మహిళ ఆరోగ్య అధికారి బి.ఉమావతి, నాయుడు, బి.జ్యోతి, వి.త్రినాథరావు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మాతృ మరణంపై సమీక్ష నిర్వహిస్తున్న డిఎంహెచ్ఒ జగదీశ్వరరావు

'ఉత్తరం'లో గ్రీవెన్స్

ప్రజాశక్తి-సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు వైసిపి సమన్వయకర్త కెకె.రాజు మంగళవారం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన పలువురు వచ్చి సమస్యలతో కూడిన వినతిపత్రాలను కెకె.రాజుకు అందించారు. వినతిపత్రాలను పరిశీలించిన కెకె.రాజు అధికారులతో మాట్లాడి కొన్నింటిని వెంటనే పరిష్కరించారు. మరికొన్నింటికి సంబంధించి అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి- గాజువాక : గాజువాక లంకగ్రౌండ్‌లో సుమారు 60 ఏళ్ల వయసు గల గుర్తు తెలియని మృతదేహం మంగళవారం లభ్యమైంది. గాజువాక సిఐ భాస్కరరావు కేసు నమోదు చేసి మృతదేహాన్ని కెజిహెచ్ మార్చురీకి తరలించారు.

అరకొరగానే జగనన్న విద్యా కానుక కిట్లు

బ్యాగులు లేకుండానే పంపిణీ

ప్రజాశక్తి - బుచ్చయ్య పేట

ప్రభుత్వం విద్యార్థులకు అట్టహాసంగా పంపిణీ చేస్తున్న జగనన్న విద్యా కానుక కిట్లు అరకొరగానే పంపిణీ జరుగుతుంది. పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు సరఫరా కాలేదు. విద్యా కానుక కిట్‌లో ఉండాల్సిన బ్యాగులు మండలంలో ఒక్క విద్యార్థి కూడా పంపిణీ చేయలేదు. మండలంలో ఉన్న మండల పరిషత్తు ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో 5385 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరికి పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్, బూట్లు, డిక్షనరీలు తదితర వాటిని అరకొరగా పంపిణీ చేస్తున్నారు. 58వేల పాఠ్యపుస్తకాలకు గాను, 48 వేలు మాత్రమే మండల విద్యాశాఖ కార్యాలయానికి వచ్చాయి. వీటిని గత రెండు రోజులుగా మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారు. 5385 మంది విద్యార్థులకు గాను ప్రభుత్వం బ్యాగులను సరఫరా చేయలేదు. రెండు రోజుల క్రితం బాలికలకు యూనిఫామ్, సోమవారం విద్యార్థులకు యూనిఫామ్ ప్రభుత్వం పంపిణీ చేసింది. విద్యార్థులకు కావలసిన అన్ని విద్యావసర వస్తువులను పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించినా పూర్తిస్థాయిలో పంపిణీ జరగలేదు. అరకొరగా పంపిణీపై విద్యార్థుల తల్లిదండ్రులు పెదవి విరుస్తున్నారు.

బుచ్చయ్య పేట మండలం, సీతయ్యపేట జెడ్‌పి హైస్కూల్‌లో బ్యాగులు లేకుండానే పుస్తకాలు పంపిణీ చేసిన దృశ్యం

మాట్లాడుతున్న టిడిపి బిసి సాధికార సమితి కన్వీనర్ సురేంద్ర

బిసిలను అణచివేస్తున్న వైసిపి ప్రభుత్వం

ప్రజాశక్తి-అనకాపల్లి

వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన దగ్గర్నుండి అన్ని రంగాల్లో బీసీలను అణిచివేతకు గురి చేస్తుందని టిడిపి బిసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మళ్ల సురేంద్ర ఆరోపించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం బీసీ నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీల భవిష్యత్తుకు గ్యారెంటీ తెలుగుదేశం పార్టీతోనే ఉందని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బీసీలకు ఆదరణ పథకం ద్వారా న్యాయం చేశారని, సబ్సిడీతో కూడుకున్న రుణాలు అందించారని, బీసీలకు రాజ్యాంగ పదవులు అప్పచెప్పారని గుర్తు చేశారు. బీసీ ఓట్లతో గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డి వారిని విస్మరించారని ఆరోపించారు. బీసీలంతా ఐక్యంగా ఉంటూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు తిప్పన అప్పారావు, దాడి జగన్, ఎండకుర్తి అప్పలరాజు, వానపల్లి కోటేశ్వరరావు, నర్సింగరావు, శ్యాంసుందర్, వేగికృష్ణ, పెంటకోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలు ఆపాలి

ప్రజాశక్తి-సబ్బవరం

ప్రభుత్వం విద్యుత్ కోతలను వెంటనే ఆపాలని టీడీపీ బిసి సెల్ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి రేసుపూడి రమణ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ ఎండలు మెండుగా ఉన్నాయని, ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలు దాటి ఉండడంతో ప్రజలు అల్లాడిపోతున్నారని తెలిపారు. ఇటువంటి సమయంలో రోజులో రెండు, మూడు సార్లు విద్యుత్ కోతలు విధించడం దారుణమన్నారు. సోమవారం సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు, మళ్ళీ రాత్రి 9 గంటల నుండి అర్ధరాత్రి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని తెలిపారు. ఆ సమయంలో తమ గ్రామంలో ఒక ఇంటిలో దొంగలు పడ్డారని, అయితే ఇంటి యజమాని మేలుకోవడంతో దొంగలు జారుకున్నారని చెప్పారు. మరో వైపు వ్యవసాయ, వాణిజ్యపరంగా ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో విద్యుత్ కోతలు గాని, విద్యుత్ ఛార్జీల మోతగాని లేదని గుర్తు చేశారు. గతంలో ఆర్‌ఈసిఎస్ హయాంలో విద్యుత్ సిబ్బంది పనితీరు బాగుండేదని, ప్రస్తుతం ఎపిఈపిడిసిఎల్ హయాంలో సిబ్బంది తీరు అధ్వానంగా ఉందని ఆరోపించారు. విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు చేసినా స్పందించలేదన్నారు. విద్యుత్ శాఖాధికారులు తక్షణమే స్పందించి విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ఆర్ఎఆర్ఎస్‌లో వరి విత్తనాల విక్రయం

ప్రజాశక్తి- అనకాపల్లి

అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో వరి విత్తనాలు అమ్మకానికి సిద్ధంగా ఉన్నట్లు పరిశోధన స్థానం సహ సంచాలకులు డాక్టర్ పివికె.జగన్నాథరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం సన్నాలు, మార్టేరు సాంబ, సుజాత, పునాది విత్తనాలు 30 కేజీల బస్తా ఒకటి రూ.1050కి విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎకరా లోపు ఉన్న రైతుకు ఒక బస్తా చొప్పున, ఎకరా దాటిన వారికి తమ కమతాల విస్తీర్ణాన్ని బట్టి రెండు నుంచి మూడు బస్తాలు ఇవ్వడం జరుగుతుందని, రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సచివాలయాల్లో భూ రిజిస్ట్రేషన్లు ప్రారంభం

రిజిస్ట్రేషన్లు చేస్తున్న సచివాలయ సిబ్బంది, చిత్రంలో సబ్ రిజిస్ట్రార్ వెంకటేశ్వరావు

ప్రజాశక్తి-కె.కోటపాడు

మండలంలోని సింగన్నదొరపాలెం గ్రామ సచివాలయంలో మంగళవారం మొట్టమొదటిగా భూ రిజిస్ట్రేషన్ కార్యక్రమం చేపట్టారు. రిజిస్ట్రేషన్ పూర్తి చేసి వెంటనే పత్రాలను అందజేశారు. జగనన్న రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో కొత్తగా ల్యాండ్ పార్సిల్ నెంబర్లను కేటాయించారు. పాత సర్వే నెంబర్ల స్థానంలో ఎల్పీ నెంబర్లను భూ యజమానులకు కేటాయించారు. రైతులకు అందిస్తున్న భూ హక్కు పత్రాల్లో కొత్తగా పాత సర్వే నెంబర్లతో పాటు ఎల్పీ నెంబర్లను కూడా ముద్రించి అందజేశారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా ఏ గ్రామ సచివాలయ పరిధిలో ఉన్న భూములను అదే సచివాలయంలో రిజిస్ట్రేషన్లు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. కె కోటపాడు మండలంలో రీ సర్వే పూర్తయిన తొమ్మిది గ్రామాల్లో ఎల్పీ నెంబర్లు కేటాయించారు. ఏడు గ్రామాల్లో రిజిస్ట్రేషన్లకు కావలసిన కెమెరా స్కానింగ్ పరికరాలను సచివాలయాలకు అందజేశారు. ఇందుకు సంబంధించిన ఐడి నెంబర్, పాస్వర్డ్‌లు కేటాయించలేదు. ప్రస్తుతం సింగన్న దొరపాలెంలో సబ్ రిజిస్ట్రార్ బంగారు వెంకటేశ్వరరావు తన సిబ్బందితో వెళ్లి రిజిస్ట్రేషన్ తంతును పూర్తి చేశారు. ఇకపై రిజిస్ట్రేషన్ సమయంలో ఏమైనా సాంకేతిక లోపాలు ఉన్నట్లయితే వెంటనే తనను సంప్రదించాలని సబ్ రిజిస్ట్రార్ సూచించారు.

అమూల్ పాల సేకరణ ధర పెంపు

ప్రజాశక్తి- అనకాపల్లి : అమూల్ డెయిరీ రైతుల నుంచి సేకరిస్తున్న పాలుకు ధర పెంచుతూ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఆవు పాలకు ప్రతి లీటర్‌కు రూపాయి 15 పైసలు, గేదె పాలపై 2 రూపాయల 24 పైసలు పెంచినట్లు పేర్కొంది. జిల్లాలో జగనన్న పాల వెల్లువ ప్రారంభించిన నాటి నుంచి ఇంతవరకు ఐదు సార్లు పాల సేకరణ ధరలను పెంచినట్లు తెలిపింది. మొదటి దశలో 140 పాల సేకరణ కేంద్రాల ద్వారా ప్రారంభమై నేడు రోజుకు 19వేల లీటర్లు సేకరిస్తోందని వెల్లడించింది. పెరిగిన ధరల నేపథ్యంలో ఆవు పాలుకు లీటరుకు 43 రూపాయల 61పైసలు, గేదె పాలుకు లీటరుకు 89 రూపాయల 76 పైసలు గరిష్ఠంగా రైతుకు లభించనున్నట్లు తెలిపింది.

జగన్ అస్తవ్యస్త విధానాలతోనే విద్యుత్ భారాలు

ప్రజాశక్తి-అనకాపల్లి

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనుసరిస్తున్న అస్తవ్యస్త విధానాల వల్లనే ప్రజలపై విద్యుత్ భారాలు పెరిగాయని టిడిపి అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఎటువంటి విద్యుత్ కోతలు లేవని గుర్తు చేశారు. విద్యుత్తును తక్కువ ధరకు కొని ఎటువంటి కరెంటు ఛార్జీలు పడకుండా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసినట్లు పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వ వైఫల్యాలకు రాష్ట్ర ప్రజలు తమ జేబులో నుంచి డబ్బులు ఎందుకు చెల్లించాలని ప్రశ్నించారు. ఈ నాలుగేళ్లలో జగన్ ప్రభుత్వం సుమారు రూ.17 వేల కోట్లతో కరెంటును బయట మార్కెట్లో అధిక ధరకు కొనుగోలు చేసిందని, ఆ భారాన్ని విద్యుత్ బిల్లుల రూపంలో వినియోగదారులపై వేయటం అన్యాయమన్నారు. విద్యుత్ వినియోగదారులపై పెనుభారం మోపనున్న విద్యుత్ మీటర్ల టెండర్ ప్రక్రియను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

జనసేన బహిరంగ సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి- మునగపాక రూరల్

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఈనెల 14న కత్తిపూడిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల ఇన్‌ఛార్జి జనపరెడ్డి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బహిరంగ సభకు మండల వ్యాప్తంగా ఉన్న జనసేన కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు టెక్కలి పరశురాం, కాళ్ళ చంద్రమోహన్, బయలపూడి శ్రీరామదాసు, పైలా రామునాయుడు, సరగడం నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జనసేన నాయకులు శ్రీనివాసరావు

160 మంది జర్నలిస్టుల అక్రిడిటేషన్ ప్రతిపాదనలకు ఆమోదం

జిల్లా కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు

ప్రజాశక్తి- అనకాపల్లి

జిల్లాలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలలో విధులు నిర్వహించుచున్న 160 మంది జర్నలిస్టులకు సంబంధించి అక్రిడిటేషన్ ప్రతిపాదనలను ఆమోదించినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ ఛైర్మన్ రవి పఠాన్ శెట్టి తెలిపారు. కలెక్టర్ ఛాంబర్‌లో మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జరిగింది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల సంబంధించిన విషయాలను చర్చించినట్లు చెప్పారు. అందులో భాగంగా త్వరలో అక్రిడిటేడ్ జర్నలిస్టులకు వైద్య శిబిరాన్ని నిర్వహించడానికి చర్యలు చేపట్టవలసినదిగా వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్, జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ రాజేష్‌ను ఆదేశించారు. ఇప్పటి వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయని జర్నలిస్టులు, ప్రభుత్వ ఉత్తర్వులు నెంబర్ 38, తేదీ 30-3-2023ను అనుసరించి దరఖాస్తు చేసుకొని, వాటిని జిల్లా పౌర సంబంధాల కార్యాలయానికి అందజేయాలని సూచించారు. అంతకు ముందు అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ రవి పఠాన్‌శెట్టికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు కె.చంద్రరావు, వి.లోవరాజు, కె.చంద్రశేఖర్, ఎస్‌కె.చాంద్‌బాషా, టి.రమేష్, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ కెవివిఎస్ఎన్.రాజేష్, కార్మిక శాఖ, ఆర్‌టిసి, రైల్వే, హౌసింగ్ అధికారులు, కన్వీనర్ మెంబరు కె.ఇంద్రవతి తదితరులు పాల్గొన్నారు.

బొజ్జన్న కొండ అభివృద్ధిలో ఎంపీ సత్యవతి విఫలం

సెల్ఫీ ఛాలెంజ్‌లో మాజీ ఎమ్మెల్యే పీలా

బొజ్జన్న కొండ వద్ద సెల్ఫీ వీడియో తీస్తున్న పీలా గోవింద

ప్రజాశక్తి -అనకాపల్లి

అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి వైఫల్యం వల్లే బొజ్జన్న కొండ అభివృద్ధి జరగలేదని మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ విమర్శించారు. ఈ మేరకు మంగళవారం సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. టీడీపి హయంలో బొజ్జన్న కొండ అభివృద్ధికి రూ.7కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు పబ్లిసిటీ తప్పా అభివృద్ధి తెలియదన్నారు. ప్రెస్ మీట్లుతోనే వైసిపి పాలన నాలుగేళ్లు గడిచిపోయిందని విమర్శించారు. ఇంతవరకు బొజ్జన్న కొండ అభివృద్ధికి వారు చేసిన కృషి, తెచ్చిన నిధుల వివరాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు.

పీలాది అవగాహనా రాహిత్యం

ఎంపీ డాక్టర్ సత్యవతి

ప్రజాశక్తి -అనకాపల్లి

మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అవగాహన రాహిత్యంతో మాట్లాడడం సరికాదని, సెల్ఫీ వీడియో మాట్లాడే ముందు ఏదో ఆరోపణలు చేయాలనే తపనతో కాకుండా సంబంధించిన జ్ఞానంతో మాట్లాడితే బాగుంటుందని అనకాపల్లి ఎంపీ డాక్టర్ బివి.సత్యవతి అన్నారు. స్థానిక శ్రీవివేకానంద ఛారిటబుల్ ట్రస్ట్ హాల్లో మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ బొజ్జన్న కొండ నిధులు విడుదలైనప్పటికీ వినియోగించలేదని చెప్పడం అవాస్తవమన్నారు. దీనిపై పూర్తి అవగాహనతో మాట్లాడితే బాగుంటుందన్నారు. 2019 నాటికి బొజ్జన్న కొండ ఆవరణలో నిర్మాణాలు జరపకూడదని నిబంధనలు ఉండడంతో నిధులు రద్దయినట్లు వివరించారు. తమ ప్రభుత్వంలో నిధులు రద్దుకు గల కారణాలు పరిశీలిస్తే... అప్పటి టిడిపి ప్రభుత్వంలో అనుకూలమైన స్థలం చూపించకపోవడంతో బొజ్జన్న కొండ నిధులు కేంద్రం రద్దు చేసినట్లు వెల్లడైందని పేర్కొన్నారు. బొజ్జన్న కొండకు సమీపంలో ఉన్న ఏలేరు కాలువ నిమిత్తం సేకరించిన 1.5 ఎకరాల స్థలం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సహాయ సహకారాలతో పర్యాటక శాఖకు బదిలీ చేయించడంతో ఈ ప్రాజెక్టు పురోగతి లభించిందని తెలిపారు. రానున్న బడ్జెట్లో నిధులు కేటాయింపు జరుగుతుందని ఆమె వెల్లడించారు.

మీడియాతో మాట్లాడుతున్న ఎంపీ డాక్టర్ సత్యవతి

బండారు సత్యనారాయణమూర్తిని కలిసిన రేసుపూడి తదితరులు

బిసిల సాధికారతకు ప్రణాళికలు

ప్రజాశక్తి- సబ్బవరం

బిసిల సాధికారతకు ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్లు టిడిపి బిసి సెల్ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి రేసుపూడి రమణ తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర టీడీపీ బీసీ ఫెడరేషన్ ఆదేశాలతో బీసీలకు ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వాలన్న అంశంపై ఆయా కులాలతో చర్చలు జరిపేందుకు జిల్లాలో ప్రతి నియోజకవర్గ ఇన్‌ఛార్జులను కలుస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా పెందుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు సత్యనారాయణమూర్తిని, అనకాపల్లి ఇన్‌ఛార్జి పీలా గోవింద సత్యనారాయణను మంగళవారం కలిసినట్లు చెప్పారు. అన్ని నియోజకవర్గాల ఇన్‌ఛార్జులను కలిసిన తరువాత బిసి సెల్ ఆధ్వర్యంలో ఆయా బిసి కులాలతో చర్చలు నిర్వహించి, బిసిల సాధికారతకు ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా బిసి సెల్ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, అనకాపల్లి పార్లమెంట్ బిసి సెల్ ఇన్‌ఛార్జి గుర్రం నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

17న యలమంచిలిలో హెచ్‌సిఎల్ టెక్బీ డ్రైవ్

ప్రజాశక్తి-చోడవరం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన ఈనెల 17న యలమంచిలి ప్రభుత్వ డిగ్రీ కళశాలలో హెచ్‌సిఎల్ టెక్బీ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి చాముండేశ్వర రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022 సంవత్సరంలో ఇంటర్‌లో 60శాతం, 2023 సంవత్సరంలో ఇంటర్‌లో 75శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ, విద్యార్థులు దీనికి అర్హులని పేర్కొన్నారు. ఆన్‌లైన్ ద్వారా ఎంపిక పరీక్ష నిర్వహిస్తారని, ఇందులో ఉత్తీర్ణత సాధించిన వారికి ఏడాది పాటు ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం కల్పించి, అనంతరం హెచ్‌సిఎల్ కంపనీలో ఉద్యోగం కల్పిస్తారని పేర్కొన్నారు. అలాగే బిట్స్ పిలానీ, సస్త్ర వంటి ప్రముఖ యూనివర్సిటీల్లో ఉన్నత చదువుకు అవకాశం కల్పిస్తారని, మరిన్ని వివరాలకు 8309561123 నెంబర్‌కు సంప్రదించాలని ఆయన కోరారు.

పోలవరం పోరు కేక పాదయాత్రను జయప్రదం చేయండి

- సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు

ప్రజాశక్తి- విఆర్.పురం

పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి సిపిఎం ఆధ్వర్యాన ఈ నెల 20 నుంచి చేపట్టనున్న పోలవరం పోరుకేక పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు పిలుపునిచ్చారు. మండలంలోని నాగేంద్రపురంలో రవ్వ సోమరాజు అధ్యక్షతన మంగళవారం పాదయాత్ర సన్నాహాక సమావేశం జరిగింది. పాదయాత్రలో తాము భాగస్వాములవుతామని గ్రామస్తులు తెలిపారు. అలాగే పాదయాత్రి నిర్వహణకు ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా చిన్నబాబు మాట్లాడుతూ పోలవరం నిర్వాసితుల పునరావాసం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. నిర్వాసితులకు పూర్తి స్థాయిలో పునరావాసం, ప్యాకేజీ కల్పించిన తరువాత పోలవరం నిర్మాణం చేయాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయన్నారు. దీని వల్ల వరదల సమయంలో నిర్వాసిత గ్రామాలు ముంపునకు గురై ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పోలవరం నిర్వాసితుల సమస్యలను ఎజెండా చేసే ఉద్దేశంతో ఈ పాదయాత్ర చేపట్టినట్లు చెప్పారు. ఇందులో నిర్వాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పంకు సత్తిబాబు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వేమలమ్మ అమ్మవారికి వెండి ఆభరణాల బహూకరణ

అమ్మవారి విగ్రహానికి తొడిగిన వెండి కిరీటం, బహూకరించిన నాగును సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ప్రజాశక్తి-యలమంచిలి రూరల్

యలమంచిలి మున్సిపాలిటీ పరిధి పెద్దపల్లి గ్రామ దేవత వేమలమ్మ తల్లి అమ్మవారికి యలమంచిలికి చెందిన బొద్ధపు నాగు తన తండ్రి బోద్ధపు నూకరాజు జ్ఞాపకార్థం అమ్మవారికి సుమారు రూ.2 లక్షల ఖర్చుతో రెండున్నర కిలోల వెండి కిరీటాన్ని అమ్మవారికి బహూకరించారు. మంగళవారం ఉదయం ఆలయ అర్చకుడు సోమేశ్వర శర్మ వేదశీర్వచనం పలికి కుంకుమ పూజలు నిర్వహించి అమ్మవారికి ఆభరణాలు అలంకరించారు. గ్రామస్తులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విరాళాధాత బొద్ధపు నాగుని కండువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బొద్ధపు ఎర్రయ్య దొర, దాసరి కుమార్, దాసరి గణేష్, కోడిగుడ్డు రమణబాబు, టిడిపి నాయకులు బొద్ధపు శ్రీనివాసరావు, పందల సూరిబాబు, బొద్ధపు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మేయర్ దృష్టికి 82వ వార్డు సమస్యలు

ప్రజాశక్తి-అనకాపల్లి

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమిషనర్ సిఎం సాయి కాంత్‌వర్మ దృష్టికి 82వ వార్డు సమస్యలను మంగళవారం ఆ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత జానకిరామరాజు తీసుకువెళ్లారు. సమస్యల పరిష్కారానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. 82వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వివరించారు. వార్డులో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు విడుదల చేయాలని కోరారు. అపరిష్కృతంగా ఉన్న పలు పనులను పూర్తి చేయించడానికి అవసరమైన నిధులు విడుదల చేయాలన్నారు. జిల్లా కేంద్రమైన అనకాపల్లి జోనల్ కార్యాలయంలో వున్న సిబ్బంది ఖాళీలను భర్తీ చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

మత్స్యకారులకు 50 ఏళ్లకే పింఛను ప్రతిపాదన

ప్రజాశక్తి-అచ్యుతాపురం

మత్స్యకారులకు 50 సంవత్సరాల వయసు వచ్చే సరికి పింఛను మంజూరు చేయాలని ప్రతిపాదన టిడిపి ఆలోచిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ చెప్పారు. మంగళవారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ పూడిమడక గ్రామంలో పార్టీ సమావేశంలో మత్స్యకారులకు 50 సంవత్సరాలకే పెన్షన్ మంజూరు చేయాలని ప్రతిపాదన చేశారని తెలిపారు. గ్రామ శాఖ చేసిన ప్రతిపాదనను రాష్ట్ర అధిష్టానం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం 50 సంవత్సరాలకే మత్స్యకారులకు పెన్షన్ మంజూరుపై నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు.

విద్యుత్తు సమస్యలతో రైతులకు కష్టాలు

ప్రజాశక్తి అచ్యుతాపురం

విద్యుత్ సమస్యల కారణంగా రైతన్నలు కష్టాలు పడుతున్నారు. విద్యుత్తు సరఫరాలో తేడాలు ఉండడంతో మండలంలోని తిమ్మరాజుపేట గ్రామంలో ఆడారి సుబ్బారావు, ఐదుశెట్టి అప్పారావులకు చెందిన సబ్ మెర్సిబుల్ మోటార్లు కాలిపోయాయని బాధిత రైతులు తెలిపారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన కాండ్రేగుల భాస్కరరావు, ఎస్.కన్నసూరిలకు చెందిన విద్యుత్ మోటార్లకు మెయిన్ స్విచ్‌కు మధ్యనున్న విద్యుత్ వైర్లను పట్టపగలు దొంగలు అపహరించారు. దీంతో ఒక్కొక్క రైతుకు సుమారు రూ.5000 వరకు నష్టం వాటిల్లింది.

సమావేశంలో పాల్గొన్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

ఎస్‌సి వర్గీకరణ ఉద్యమంపై ప్రచారం

ప్రజాశక్తి-సబ్బవరం

ఎస్‌సి వర్గీకరణ ఉద్యమంపై గ్రామ స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయడానికే టార్గెట్ 50 డేస్ గో టు విలేజ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎంఆర్‌పిఎస్ అనకాపల్లి జిల్లా కన్వీనర్ గోటివాడ సామ్రాట్ కుమార్ మాదిగ తెలిపారు. టార్గెట్ 50 డేస్ గో టు విలేజ్ కార్యక్రమాన్ని సబ్బవరంలో మంగళవారం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న సామ్రాట్ కుమార్ మాట్లాడుతూ ఎస్‌సిలను ఎ, బి, సి, డి లుగా వర్గీకరణ జరిగితేనే సామాజిక న్యాయం జరుగుతుందని చెప్పారు. పెందుర్తి నియోజకవర్గ యువసేన కన్వీనర్‌గా నీటిపల్లి గౌరీని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ పెందుర్తి నియోజకవర్గ కన్వీనర్ ఇందుగుబిల్లి గోపి, నాయకలు కొమ్ము కోటి అప్పారావు, కోరుబిల్లి మారాజు, మరేడుపూడి కోటి, ఇండుగుబిల్లి హరి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి -కశింకోట : మండలంలోని బయ్యవరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి వివి.రవికుమార్ మంగళవారం పరిశీలించారు. గ్రామంలో ఏ పనులు జరుగుతున్నాయి, చేయాల్సిన పనులపై సచివాలయం సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. ముందుగా చెత్త సంపద కేంద్రం, గ్రామ జాతీయ రహదారిపై చిన్న చెరువు గట్టును పరిశీలించారు. పథకం అందుకున్న జాబితా, రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి ఎన్.రమేష్, పంచాయతీ కార్యదర్శి డి.బాబురావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

చెరువును పరిశీలిస్తున్న ఎంపిడిఒ రవికుమార్

అర్హులైన వారందరికీ సంక్షేమం

గడపగడపకు ప్రభుత్వంలో ఎమ్మెల్యే గణేష్, ధర్మశ్రీ, బాబూరావు

గొలుగొండలో సమస్యలపై ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే గణేష్

ప్రజాశక్తి-గొలుగొండ : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో అర్హులైన ప్రతీ ఇంటా సంక్షేమ ఫలాలు అందుతున్నాయని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. మంగళవారంకొత్తఎల్లవరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలు, అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు చేరువ చేయడమే సీఎం జగన్ ధ్యేయమన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా భావిస్తూ జగనన్న పాలన సాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సుర్ల గిరిబాబు, ఎంపిపి గజ్జలవు మణికుమారి, మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

రోలుగుంట : అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. మంగళవారం మండలంలోని కుసర్లపూడి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరించారు. భవిష్యత్తులో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా పలు సమస్యలను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టి తీసుకెళ్లారు.

నక్కపల్లి : జగన్ పాలనలో ప్రతిగడపకు లబ్ది చేకూర్చినట్లు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. మండలంలోని పెదబోదుగల్లం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో పర్యటించారు . సంక్షేమ పథకాల కరపత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపిపి రత్నం, జెడ్‌పిటిసికాసులమ్మ, సర్పంచ్ మున్నిషా బేగం, పాపారావు, గొర్ల గోవింద్ పాల్గొన్నారు .



రోలుగుంటలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న కరణం ధర్మశ్రీ

నక్కపల్లిలో గడపగడపలో ఎమ్మెల్యే బాబూరావు

'జగనన్నకు చెబుదాం' ఫిర్యాదుపై స్పందన

వృద్ధ ఫిర్యాదుదారుకు పండ్లు ఇస్తున్న సిఐ ఇలియాస్ మహ్మద్

ప్రజాశక్తి- కొత్తకోట : రావికమతం మండలంలోని తోటకూరపాలెంలో తల్లిదండ్రులను పట్టించుకోని కొడుకుకు కొత్తకోట సిఐ సయ్యద్ ఇలియాస్ మహ్మద్ మంగళవారం సాయంత్రం కౌన్సిలింగ్ చేశారు. గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు లాలం పైడితల్లి, రాజులమ్మలను వారి కుమారుడు లాలం తాతబాబు చూడకుండా ఇబ్బంది పెడుతుండంతో పాటు కనీసం తిండి కూడా పెట్టడం లేదని అనకాపల్లి జిల్లా ఎస్‌పితోపాటు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వేర్వేరుగా ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు సిఐ సయ్యద్ ఇలియాస్ మహ్మద్. రావికమతం ఎస్ఐ ఉమామహేశ్వరరావు, తోటకూరపాలెం వెళ్లి విచారణ జరిపారు. గ్రామ పెద్దలు, కుటుంబసభ్యుల సమక్షంలో కొడుకు తాతబాబుతో మాట్లాడారు. వృద్ధాప్య దశలో తల్లిదండ్రుల బాగోగులు పట్టించుకోకుండా వదిలేయడం తగదని, తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని పోలీసులు అతడికి కౌన్సిలింగ్ చేశారు. తొందరలోనే సమస్యను పరిష్కరిస్తామని వృద్ధ దంపతులకు సిఐ భరోసా ఇచ్చారు. వృద్ధ దంపతులకు పలు రకాల పండ్లు సీఐ అందించారు.

అన్నా క్యాంటీన్ ఎన్నికల స్టంట్

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : నర్సీపట్నంలో అన్న క్యాంటీన్ ప్రారంభం అంతా ఎన్నికల స్టంట్ అని ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్‌గణేష్ ఆరోపించారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ అన్న క్యాంటీన్ ప్రారంభించి, పేదలకు అన్నం పెడితే తమకు అభ్యంతరం లేదని, కానీ వైసిపి నాయకులను తిట్టడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు.తమ పార్టీ నాయకులను అతి దుర్మార్గంగా తిట్టడం దుర్మార్గమన్నారు. గతంలోనూ రూపాయికే టిఫిన్, 5 రూపాయలకే భోజనం అని నమ్మబలికి పేదల ఓట్లతో అధికారంలోకి వచ్చారన్నారు.అయితే అధికారంలోకి వచ్చిన వెంటనే కాకుండా ఆఖరి ఏడాదిలో న్నా క్యాంటీన్ ప్రారంభించారని, ఇపుడు ఎన్నికలు దగ్గర పడుతుండే సరికి మళ్లీ పేదలు గుర్తుకొచ్చారన్నారు. తెలుగుదేశం నాయకులు ఎన్ని జిమ్మిక్కులు చేసినా మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రిగా గెలుస్తారన్నారు.

నేడు పాకలపాడులో గడపగడపకు

ప్రజాశక్తి-గొలుగొండ : మండలంలోని పాకలపాడులో ఈ నెల 14న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఒమండల వైసిపి అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ తెలిపారు. ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ పాల్గొంటారని, కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా దుర్గాలమ్మ పండగ

ప్రజాశక్తి -మధురవాడ : చంద్రంపాలెం జాతర గట్టుపై ఉన్న దుర్గాలమ్మ తల్లి జాతర మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అమ్మవారిని దర్శించుకొని పసుపు, కుంకుమలు సమర్పించారు. నగరాల కార్పొరేషన్ చైర్ పర్సన్ పిళ్ళా సుజాతసత్యనారాయణ అమ్మవారిని దర్శించుకున్నారు. సాయింత్రం భారీగా అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు.

ముగిసిన వేసవి శిబిరం

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఆదర్శ హిందీ ప్రేమీ మండలి ఆధ్వర్యాన స్థానికంగా మే 1 నుంచి ప్రారంభమైన వేసవి శిబిరం జూన్ 11తో ముగిసింది. 9 రకాల హిందీ పరీక్షలకు సంబంధించి విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇచ్చారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు పరిచయ్, ప్రాథమిక, మధ్యమ, రాష్ట్ర భాష ప్రమాన పత్రా లను ఆదర్శ హిందీ ప్రేమీ మండలి గౌరవాధ్యక్షులు గంటా నూకరాజు ద్వారా అందజేసినట్లు అధ్యక్షులు కెఎస్ఆర్.కృష్ణారావు తెలిపారు. ఇక నుంచి ప్రతి రెండో శనివారం, ఆదివారం హిందీపై ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు.

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి : అయ్యన్న

ప్రజాశక్తి -ఎస్ రాయవరం : రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, భావితరాలకు మంచి భవిష్యత్ కావాలన్నా చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు అన్నారు. మండలంలోని అడ్డరోడ్డులో తెలుగు మహిళ రాక్షి అధ్యక్షురాలు వంగలపూడి అనిత అధ్యక్షతన నిర్వహించిన తెలుగుదేశం పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ, మాయమాటలతో, అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి, తన సైకో పాలనతో జగన్మోహనరెడ్డి రాష్ట్రాన్ని. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను అథోగతి పాల్జేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు మీటర్లు బిగించి రైతుల మెడకు ఉరేశాడని, ఇళ్లకు స్మార్ట్‌మీటర్లు బిగించి ఛార్జీల మోతకు రంగం సిద్ధం చేస్తున్నాడని మండిపడ్డారు. మద్యం దుకాణాలపై 9.5శాతం వడ్డీకి రూ.8,500కోట్లు అప్పుతెచ్చాడంటే, సిఎం జగన్ రాష్ట్రాన్ని ఎంతగా దిగజార్చాడో స్పష్టమౌతోందన్నారు.

టిడిపి హయాంలో కట్టిన ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయక, నాశనం చేశాడని, పోలవరం, అమరావతిలను అథోగతి పాల్జేశాడన్నారు. వైసిపి అరాచకాలు, అక్రమాలపై ప్రశ్నిస్తే వేధించడం, అక్రమ కేసులు బనాయించడం, విధ్వంసం జగన్ పాలనలో అరాచకాలకు పరాకాష్ట అన్నారు. ఇప్పటికైనా ప్రజలు వాస్తవాలను తెలుసుకుని టిడిపిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు బుద్ద నాగజగదీశ్వరరావు, జిల్లా కార్యదర్శి లాలం కాశీనాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు, మాజీ ఎంపిపి వినోద్‌రాజు, నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు అమలకంటి అబద్దం, కొప్పిశెట్టి వెంకటేష్, పెదిరెడ్డి చిట్టిబాబు, జానకి శ్రీను, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు రమాకుమారి, గుర్రం రామకృష్ణ, కర్రి చందు, నల్లపరాజు వెంకట్రాజు, పెదిరెడ్డి శ్రీను, కొప్పిశెట్టి కొండబాబు, బుజ్జి, కోన అప్పలరాజు, గింజల లక్ష్మణరావు, పల్లెల బుజ్జి, అల్లు నరసింహామూర్తి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

సంపద కేంద్రం పరిశీలన

చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ

ప్రజాశక్తి -నక్కపల్లి : మండలంలోని బంగారమ్మపేటలో సంపద తయారీ కేంద్రాన్ని ఎంపిడిఒ సీతారామరాజు, ఇఒపిఆర్‌డి వెంకటనారాయణ మంగళవారం పరిశీలించారు. సంపద కేంద్రాన్ని వాడుకలోకి తీసుకువచ్చి సంపద సృష్టించు కోవాలన్నారు. గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయించాలన్నారు. ప్లాస్టిక్ వాడకం నిర్మూలన, చెత్త నిర్వహణపై అవగాహన కల్పించాలని సూచించారు

అంగన్వాడీ కేంద్రం నూతన భవనం పరిశీలన

మండలంలోని బంగారమ్మపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్ర భవనాన్ని మంగళవారం ఎంపిడిఒ సీతారామరాజు, ఇఒపిఆర్‌డి వెంకటనారాయణ పరిశీలించారు.అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ కేంద్ర భవనాన్ని రూ. రెండు లక్షల ఎంపిటిసి నిధులతో పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం అంగన్వాడీ భవనం సుందరంగా, ఆహ్లాదకరంగా రూపుదిద్దుకోవడంపై సంతృప్తి వ్యక్తం చేశారు.

పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండండి

ప్రజాశక్తి -ఎస్ రాయవరం: మండలంలో సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , సైతార పేట గ్రామ సచివాలయంలో మంగళవారం ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ ఎన్.వాసంతి పాల్గొని అధికరక్తపోటు, మధుమేహం, పక్షవాతం ఫిట్స్, గుండెజబ్బులు, తదితర దీర్ఘకాలిక, క్రానిక్ వ్యాధిగ్రస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. పొగాకు వ్యతిరేక మాసోత్సవాలను పురస్కరించుకొని మాట్లాడుతూ, ప్రతిఒక్కరూ చుట్ట, బీడి, సిగరెట్, తంబాకు, పాన్‌పరాగ్ వంటి పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని సూచించారు. తద్వారా వివిధ రకాల కేన్సర్లు దరిచేరకుండా చూడొచ్చన్నారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆశ్విన్, స్థానిక ఎఎన్‌ఎం వేణు ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్ క్లస్టర్ పర్యవేక్షకులు, మలేరియా ఇంచార్జి నోడల్ అధికారి పిఎన్‌విఎస్ ప్రసాద్ మాట్లాడారు. అలాగే 'ఉధృత అతిసార నియంత్రణ పక్షోత్సవాలలో భాగంగా ఓఆర్ఎస్ జింక్ కార్నర్ ఆవశ్యకతను వివరించారు. వడదెబ్బ సమయంలో డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఓఆర్ఎస్ తాగాలని సూచించారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

భవనాల తొలగింపునకు ఆఖరి నోటీసులు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : స్థానిక అబీద్ సెంటర్ నుండి పెదబొడ్డేపల్లి మదుం వరకు విస్తరించనున్న ప్రధాన రహదారి పనులలో భాగంగా భవనాల తొలగింపునకు వ్యాపారస్తులకు తుది నోటీసులు జారీ అయ్యాయి. వంద అడుగుల మేర చేపట్టనున్న విస్తరణకు అనువుగా ఇప్పటికే నోటీసులను జారీ చేశారు. వాటి గడువు ముగియడంతో ఆఖరి నోటీసులు కూడా జారీ చేశారు. 230 మందికి ఈ నోటీసు పంపిణీ చేసినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. ఏడు రోజుల గడువులోగా భవనాలను తొలగించకుంటే మున్సిపాలిటీ అధికారులే తొలగిస్తామని నోటీసుల్లో పేర్కొన్నారు.

ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు కిట్లు పంపిణీ

ప్రజాశక్తి -ఆనందపురం : మలేరియా మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆనందపురం మండలం శొంఠ్యాం గ్రామంలో మంగళవారం డాక్టర్ పల్లా పద్మ ఆధ్వర్యాన 23 మంది ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు టబ్బు, మగ్గు, సబ్బు, తువ్వాలు, ఆయింట్‌మెంట్ కలిగిన కిట్లు పంపిణీ చేశారు. ఈ వస్తువులను ఎలా వినియోగించాలో వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మ మాట్లాడుతూ, బోదకాలును పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతిరోజూ సబ్బు నీటితో శుభ్రం చేసుకోవాలని చెప్పారు. ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చేయటం ద్వారా దోమల వ్యాప్తి అరికట్టవచ్చన్నారు. తద్వారా మలేరియా, డెంగీ, ఫైలేరియా తదితర వ్యాధులు రాకుండా నివారించవచ్చని తెలిపారు. డాక్టర్ హరీష్, సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబమూర్తి, ఆరోగ్య విస్తరణాధికారి ఎం.పరమేశ్వరరావు, ఆరోగ్య పర్యవేక్షకులు టి.కల్యాణమ్మ, పి.సన్యాసిరావు, సిహెచ్ఒ ఇందు, ఆరోగ్య కార్యకర్తలు గోర్ల సత్యవతి, జి.రమేష్ , ఆశ కార్యకర్తలు బూరాస అన్నపూర్ణ, బొడ్డపు శివశంకరి, ఉల్లి భారతి పాల్గొన్నారు.

బాక్సింగ్ పతక విజేతలకు అభినందన

విజేతలను అభినందిస్తున్న ఎమ్మెల్యే గణేష్

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో నింజాస్ అకాడమీకి చెందిన పలువురు విద్యార్థులు పతకాలు సాధించారు. బాక్సింగ్ పోటీల్లో పతకాలు సాధించిన వారిని మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అభినందించి సత్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఖేలో ఇండియా బాక్సింగ్ సెంటర్ నర్సీపట్నం వస్తే, మన బాక్సర్స్ మంచి గుర్తింపు తీసుకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.విజయవాడ లయోలా కాలేజీలో ఈనెల 9 నుండి 11వరకు ఎపి బాక్సింగ్ అసోసియేషన్ నిర్వహించిన జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ బాక్సింగ్ పోటీలలో నర్సీపట్నం నుంచి ముగ్గురు బాలురు ముగ్గురు బాలికలు పాల్గొనగా, వారిలో నాలుగు పతకాలను సాధించారన్నారు. జాహ్నవికి రజత పతకం, రాజేశ్వరికి కాంస్యపతకం, లిఖిత, శశిధర్ కాంస్య పతకాలను సాధించారన్లి నింజాస్ అకాడమీ ప్రతినిధులు తెలిపారు. అనకాపల్లి జిల్లా టీమ్ కోచ్ కృష్ణా రావు , నింజాస్ అకాడమీ డైరెక్టర్ పారుపల్లి శ్రీనివాస్, సీనియర్ కోచ్ యర్రా శేఖర్, బాక్సింగ్ కోచ్ లు సన్యాసిరావు ఉసు కోచ్ ప్రియాంకతో పాటు పతకాలను సాధించిన క్రీడాకారులను ఎమ్మెల్యే గణేష్ అభినందించారు.

భానుడి భగభగ

చీర కొంగును నెత్తిపై కప్పుకుని ఎండలో వెళుతున్న మహిళ

ప్రజాశక్తి-నక్కపల్లి : మండుతున్న ఎండలు, పెరిగిన ఉష్ణోగ్రతలతో జనం విలవిలలాడుతున్నారు. నాలుగైదు రోజులుగా గణనీయంగాపెరుగుతున్న ఉష్ణోగ్రతలు, ఎండ వేడిమికి తట్టుకోలేక జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు .విపరీతంగా వడగాల్పులు, ఉక్కపోత, మరోపక్క అప్రకటిత విద్యుత్ కోతలతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు .ఉదయం 7 గంటల నుండే వేడి గాలులు వీచడం ప్రారంభించడంతో జనం బయటకు వెళ్లేందుకు భయపడుతున్నారు.తప్పని పరిస్థితుల్లో ప్రయాణాలు సాగించేవారు తగు జాగ్రత్తలు తీసుకుని వెళుతున్నారు .ఎండకు భయపడి జనం రోడ్లపైకి పెద్దగా రాకపోవడంతో ప్రధాన రహదారులు, జంక్షన్ లు నిర్మానుష్యంగా దర్శనమిస్తున్నాయి.బైక్ లపై ప్రయాణం సాగించేవారు హెల్మెట్, టోపీలు పెట్టుకుని ప్రయాణాలు సాగిస్తున్నారు. మహిళలు చీర కొంగులను నెత్తిపై కప్పుకుని ఇబ్బందులు పడుతూ రాకపోకలు సాగిస్తున్నారు .

రాష్ట్ర స్థాయి చెస్ పోటీల్లో వీనస్ విద్యార్థులు

ప్రజాశక్తి-మాడుగుల : విజయవాడ మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి చదరంగం పోటీలలో మాడుగుల వీనస్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రతిభ చూపారు. రాష్ట్ర వ్యాప్తంగా 700 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో మాడుగుల విద్యార్థులు బొడ్డు ప్రదీప్, మొల్లి రంజిత్ పాల్గొని మంగళవారం రాష్ట్ర ,జాతీయ స్థాయి క్రీడాకారుల పోటా పోటీగా ఆడి టాప్ టెన్‌లో స్థానం పొందారు. వీరికి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు తాళపురెడ్డి నాగాచంద్ర శిక్షణ ఇచ్చి, పోటీలకు తీసుకు వెళ్ళారు.

చదరంగం పోటీల్లో పాల్గొన్న మాడుగుల విద్యార్థులు

ఏరియా ఆసుపత్రికి సమస్యల సుస్తీ!

- నానాటికీ దిగజారుతున్న వైద్యసేవలు
- కొరవడుతున్న సౌకర్యాలతో రోగుల అవస్థలు
- ప్రతిపనికీ ఒకరేటు పెట్టేశారని ఆరోపణలు
- సమస్యలపై పట్టించుకునే దిక్కు లేదు..

ప్రజాశక్తి నర్సీపట్నం టౌన్: చిన్న పెంకుటింట్లో పది పడకలతో ప్రారంభమైన నర్సీపట్నం ప్రభుత్వ వైద్యశాల, 150 పడకల స్థాయికి అభివృద్ధి చెంది ఎన్నో పురస్కారాలు, ప్రశంసలను అందుకుంది. రోగులపాలిట ఆశాదీపంగా వెలుగొందిది. అంతటి ప్రాముఖ్యత ఉన్న నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో నేడు వైద్యసేవలు గగనమై, పేద రోగులకు అందని ద్రాక్షగానే మారాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రిలో అవినీతి, అధర్మం రాజ్యమేలుతోందని,. సదరం సర్టిఫికెట్లు నుండి అంబులెన్స్ ఏర్పాటు వరకు ప్రతిదానికి ఒక రేటు కుదిర్చి, ముక్కుపిండి వసూలు చేసి ఆసుపత్రిని అప్రతిష్ట పాలుచేశారనే ఆరోపణలు బాహాటంగానే వినిపిస్తున్నాయి. ఇటీవల గొలుగొండ మండలానికి చెందిన సత్యనారాయణ, మాకవరపాలెం మండలం శ్రావణ్‌కుమార్ సదరన్ సర్టిఫికెట్ గురించి వెళ్లినప్పుడు మధ్యవర్తులు డబ్బులు డిమాండ్ చేశారు. గ్రామాల్లో చోటా నాయకులుగా చలామణి అవుతున్న మధ్యవర్తులు డాక్టర్లతో కుమ్మక్కు అయి వసూళ్లకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా ఆర్థోపెడిక్, కంటి డాక్టర్లు వసూళ్లు ఇటీవల వెలుగులోకివచ్చాయి..

కిటకిటలాడే నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి రోజురోజుకూ వైద్య సేవల్లో సిబ్బంది నిర్లక్ష్యం, నిర్లిప్తత వల్ల అప్రతిష్టను మూటగట్టుకుంటోంది. 2018లో ఉత్తమ పురస్కారాల పొందిన ఏరియా ఆసుపత్రి నేడు సేవల్లో లేనిపోని ఆరోపణలను అందుకుంటోంది.

డివిజన్ కేంద్రమైన నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి బడుగు బలహీన వర్గాలు, ఏజెన్సీ గిరిజన ప్రజలు ఎక్కువగా వస్తూ ఉంటారు. అలాంటి పేదలకు ఇక్కడ వైద్యం దయనీయంగా మారింది. పూర్తిస్థాయిలో వైద్యులు, వ్యాధి నిర్ధారణ ల్యాబ్, ఎక్సరే, ఈసీజీ, డయాలసిస్, పిల్లలకు ఫోటోథెరపీ యూనిట్ వంటి యూనిట్లు ఉన్నప్పటికీ, సరైన వైద్యం అందడం లేదనేది నర్సీపట్నం ప్రాంత ప్రజలు బహటంగానే చెప్పుకుంటున్నారు. అన్ని హంగులు, సౌకర్యాలతో ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నా, చేతి చమురు వదలగొట్టుకుంటూ, ప్రైవేటు ఆసుపత్రులకు రోగులుపరుగులు తీయాల్సిన పరిస్థితి దాపురించింది. ఇప్పటివరకు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా ఉన్న ఎమ్మెల్యే ఒక్కసారైనా ఇక్కడి వైద్యసేవలు, సౌకర్యాలపై సమీక్ష సమావేశం నిర్వహించిన దాఖలాలు లేవని రోగుల బంధువులు బాహటంగానే వ్యాఖ్యానిస్తున్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఓపి జనరల్ చెకింగ్, ఇంజక్షన్ రూమ్, ఫార్మసీ వంటి జనరల్ వార్డ్ వంటి బ్లాకులు ఉండగా, రెండవ అంతస్తులో రక్త పరీక్ష కేంద్రం, స్త్రీల వార్డు, ఎమర్జెన్సీ వార్డు, సర్జరీ వార్డులు పరిపాలనా విభాగం ఉన్నాయి. ఇలా మూడు అంతస్తులు భవనం కలిగిన ఏరియా ఆసుపత్రికి డాక్టర్లు తిరగాలంటే లిఫ్ట్ కావాలి, అలాగే రోగులు, రోగుల బంధువులు ముఖ్యంగా గర్భిణులు, అస్వస్థతతో ఉన్న రోగులు మూడు అంతస్తులు వెళ్లాలంటే లిఫ్ట్‌సౌకర్యం ఎంతో అవసరం. కానీ లిఫ్ట్ పాడైపోయి సుమారు సంవత్సరం పూర్తి అవుతున్న నేటికీ అతీగతీ లేకుండా పోయింది.

నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి

150 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ కావడం, డయాలసిస్, కార్డియాలజీ, రక్త పరీక్షా కేంద్రం, చిన్నపిల్లలకు ప్రత్యేక వార్డులు ఉన్నాయి. అలాగే టిడిపి హయాంలో మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, అప్పటి వైద్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ ద్వారా సోలార్ సిస్టంతో పనిచేసే విధంగా ఆసుపత్రిలో సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. అప్పట్లో అయ్యన్న మానస పుత్రికగా ఆసుపత్రికి నామకరణం చేసి అన్ని విధాలా అభివృద్ధి చేశారని, అటువంటి ఏరియా ఆసుపత్రి చూసి అవాక్కయ్యే దుస్థితి ఉందని ప్రజలు వాపోతున్నారు.

ఆసుపత్రిలో జనరేటర్ తరచూ మొరాయిస్తుండడంతో, సెల్‌ఫోన్ వెలుగులో ఆపరేషన్లు చేసే పరిస్థితులు అనేకం ఉన్నాయి. 2020లో గొలుగొండ మండలానికి చెందిన గర్భిణికి సెల్‌ఫోన్ వెలుగులో ప్రసవం చేయించిన ఘటన అప్పట్లో వెలుగులోకి వచ్చి సంచలనమే అయ్యింది. ఆరు నెలల క్రితం ఒక డాక్టర్‌ను పర్యవేక్షణ అధికారిగా పనిచేస్తూ ఆసుపత్రిలో సేవలు మెరుగు పరిచేందుకు వేలకు వేలు విరాళాలను సేకరించారు. ఆ నిధులతో రెండు ఇన్వర్టర్లు వేశారని, మిగతా డబ్బులు ఏమయ్యాయో అడిగే నాథులుగానీ, చెప్పే దిక్కుగానీ లేదని ఆరోపణలున్నాయి. ఒకపుడు రోగుల పాలిట ఆశాదీపంగా ఉన్న నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి దుస్థితిపై ఇప్పటికైనా అధికారులు, నేతలు దృష్టి సారించి గాడీలో పెట్టాలని రోగులతోపాటు స్థానికులు కోరుతున్నారు.

ఏరియా ఆసుపత్రిలో విరిగిపోయిన బెడ్‌లు

నెలల తరబడి పనిచేయని లిఫ్ట్

ఆసుపత్రి వరండాలో రోగులు, బంధువుల అవస్థలు

కాంటెక్ ఎక్స్‌పోను సద్వినియోగం చేసుకోండి

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం సెంటర్ ఆధ్వర్యంలో ఈ నెల 16, 17, 18 తేదీలలో కాంటెక్ ఎక్స్‌పో - 23 పేరిట గృహ నిర్మాణానికి అవసరమైన ముడి పదార్థాల ప్రదర్శన నిర్వహిస్తున్నామని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మాజీ జాతీయ ఉపాధ్యక్షులు సిహెచ్.రామకోటయ్య తెలిపారు. మంగళవారం ఉదయం సిరిపురంలోని బిల్డర్స్ అసోసియేషన్ అఫ్ ఇండియా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ ఎక్స్‌పోకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. ఈ నెల 16న ఉదయం 10:30 గంటలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేతుల మీదుగా ఈ ఎక్స్‌పో ప్రారంభమవుతుందని, మూడు రోజులపాటు జరిగే ఈ ఎక్స్‌పో ఉదయం 10:30 నుంచి సాయంత్రం 7 గంటల వరకూ ఎంవిపి కాలనీలోని గాది రాజు ప్యాలెస్‌లో కొనసాగుతుందని అన్నారు. మూడేళ్లుగా కరోనా మహమ్మారి వల్ల నిర్మాణ రంగంలో ఎన్నో మార్పులు వచ్చాయని, వాటికి అనుగుణంగా నూతన టెక్నాలజీని బిల్డర్లకు, యజమానులకు పరిచయం చేసే సదుద్దేశంతో ఈ ఎక్స్‌పో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఎక్స్‌పోలో సుమారు 50 కంపెనీలకు చెందిన ప్రతినిధులు తమ ఉత్పత్తులను, ఐరన్, స్టీల్, కాంక్రీట్, సిమెంట్, ఇంటీరియర్, ఎలక్ట్రికల్ వంటి గృహ నిర్మాణ వస్తువులను ప్రదర్శిస్తారని చెప్పారు. ప్రజలంతా ఈ ప్రదర్శనకు విచ్చేసి నిర్మాణ రంగంలోని నూతన టెక్నాలజీని తెలుసుకొని తద్వారా నిర్మాణ రంగంలో ముందుకు సాగాలని కోరారు. ప్రారంభోత్సవానికి ఎంపీ ఎంవివి.సత్యనారాయణ, తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు గౌరవ అతిథులుగా హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ ఎక్స్‌పో నిపుణుడు మురళి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. మీడియా సమావేశంలో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం సెంటర్ చైర్మన్ కె.వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ కె.కుమార్ రాజా, కార్యదర్శి ఎంఎన్.మూర్తి, కాంట్రాక్టర్ నవనీత్, గత చైర్మన్ ఎ.కాశీవిశ్వేశ్వర రావు, కోశాధికారి జివి.రవిరాజు పాల్గొన్నారు.

పాఠశాల, అంగన్వాడీ స్థలం ఆక్రమణపై ఫిర్యాదు

ఎంపిడిఒకు ఫిర్యాదు చేస్తున్న ఉపసర్పంచ్, గ్రామస్తులు

ప్రజాశక్తి కోటవురట్ల : మండలంలో రామచంద్రపాలెం శివారు సన్యాసి రాజుపాలెం గ్రామంలో ఆక్రమణలపై ఉప సర్పంచ్ సహా గ్రామస్తుల ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్ 425లో 50 సెంట్లు విస్తీర్ణంలో ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడి భవనాల సమీపంలో ఉన్న ఖాళీ స్థలాన్ని ఆక్రమించుకున్నారంటూ మంగళవారం ఎంపిడిఒ విశ్వనాథరావుకు ఆ గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ సింగంపల్లి ప్రసాద్, వార్డు సభ్యులు సహా ఆ గ్రామానికి చెందిన పలువురు ఫిర్యాదు చేశారు, సమగ్ర విచారణ చేపట్టి ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎఒ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ రాము, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.